ప్రజాశక్తి

బుధవారం 2 ఏప్రిల్ 2025

8 పేజీలు

విశాఖపట్నం

అనకాపల్లి

వార్త మెయిన్‌లో..

మహాధర్నాలో మాట్లాడుతున్న ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఛైర్మన్ సిహెచ్.నర్సింగరావు

స్టీల్‌ప్లాంట్ రక్షణకు మహాధర్నా

'ఉక్కు'ను కాపాడుకునేందుకు ఎంతటి పోరాటానికైనా సిద్ధం : సిహెచ్.నర్సింగరావు

కానరాని కందిపప్పు

మూడు నెలలుగా పంపిణీ చేయని ప్రభుత్వం

ప్రజాశక్తి - అనకాపల్లి ప్రతినిధి

ప్రభుత్వం మారినా ప్రజా పంపిణీ వ్యవస్థ గాడిలో పడలేదు. పేదలకు ప్రతి నెలా ఇవ్వాల్సిన కందిపప్పును సరిగా ఇవ్వడంలేదు. ఒక నెల ఇస్తే రెండు, మూడు నెలలు పంపిణీ చేయని పరిస్థితి కొనసాగుతోంది. ఎండియు వాహనం దగ్గరకు సరుకుల కోసం వెళ్లిన పేదోళ్లకు ఎప్పుడు చూసినా కందిపప్పు రాలేదనే సమాధానమే వినిపిస్తోంది. జిల్లాలోని 5.37 లక్షల మంది తెల్లరేషన్ కార్డుదారులకు ఈ ఏడాది ఫిబ్రవరి నుంచి ఏప్రిల్ వరకు కందిపప్పు అందలేదు. ప్రతి నెలా కార్డుదారులందరికీ కిలో కందిపప్పు ఇవ్వాలంటే 537 మెట్రిక్ టన్నుల పప్పు అవసరం కానుంది. రాష్ట్ర స్థాయిలో టెండర్లు ఖరారు చేయక జిల్లాకు కందిపప్పు పంపించడం లేదు. కందిపప్పు పంపిణీ చేస్తే కార్డుదారులకు అందిస్తామని పౌరసరఫరాల శాఖాధికారులు చెబుతున్నారు. తెల్ల రేషన్‌కార్డుదారులకు కిలో కందిపప్పును రూ.67కు పౌరసరఫరాలశాఖ ఇస్తోంది. సరుకు రాలేదని ఫిబ్రవరి నుంచి లబ్ధిదారులకు ఇవ్వడంలేదు. బహిరంగ మార్కెట్‌లో కిలో రూ.160 నుంచి రూ.170 ధర ఉండడంతో పేదలు కొనుక్కోలేకపోతున్నారు. బయట మార్కెట్‌లో అదనంగా దాదాపు వంద రూపాయలు పెట్టాల్సిరావడంతో కందిపప్పు వాడకం తగ్గించారు. కందిపప్పు పంపిణీలో గత ప్రభుత్వం నుంచి ఈ ప్రభుత్వం వరకు నిర్లక్ష్యం కొనసాగుతూనేవుంది. కొనుక్కొని తినే స్థోమతలేని పేదలకు ప్రతినెలా కందిపప్పు రాయితీపై పంపిణీ చేయాలన్న ఆలోచన ప్రభుత్వానికి లోపించింది. టెండర్లు ఆలస్యమైనకొద్దీ రాయితీ సొమ్ము ప్రభుత్వానికి ఆదాకావడంతో కందిపప్పు పంపిణీపై ఆసక్తి చూపడంలేదు.

కెజిహెచ్‌లో సూపర్ స్పెషాలిటీ ఓపీ సేవలు ప్రారంభం

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : ఉత్తరాంధ్ర ఆరోగ్య ప్రదాయినిగా సేవలందిస్తున్న కెజిహెచ్‌లో మంగళవారం నుంచి సాధారణ విభాగాలకు చెందిన ఓపీ సేవలతో పాటు సూపర్ స్పెషాలిటీ విభాగాలకు చెందిన ఓపీ సేవలనూ పూర్తిస్థాయిలో ప్రారంభించామని, వారంలో అన్ని రోజులూ రోగులకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకున్నామని కెజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ పి.శివానంద తెలిపారు. సూపర్ స్పెషాలిటీ ఓపీ సేవలన్నీ ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకూ, తిరిగి మధ్యాహ్నం 2 గంటల నుంచి 4 గంటల వరకూ అందుతాయని, వైద్యులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నామని అన్నారు. ఇప్పటికే ట్రయల్ రన్ మూడు రోజుల పాటు నిర్వహించామన్నారు. న్యూరాలజీ, యురాలజీ ఎండోక్రైనాలజీ, కార్డియాలజీ, సిటివిఎస్, ప్లాస్టిక్ సర్జరీ, మెడికల్ అంకాలజీ, గ్యాస్ట్రో ఎంట్రాలజీ, నెప్రాలజీ ఓపీలు మిగతా 2లో..

19న జివిఎంసి కౌన్సిల్ సమావేశం

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ మేయర్‌పై పెట్టిన అవిశ్వాస తీర్మానాన్ని నిర్ణయించేందుకుగానూ ఈ నెల 19వ తేదీన ఉదయం 11 గంటలకు జివిఎంసి ప్రధాన కార్యాలయంలోగల కౌన్సిల్ సమావేశ మందిరంలో కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేసినట్టు జివిఎంసి అదనపు కమిషనర్ డివి.రమణమూర్తి తెలిపారు. ఈ మేరకు ఆయన మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు.

ప్రశాంతంగా ముగిసిన టెన్త్ పరీక్షలు

▶ వార్త 5లో..

సుబ్బారావుకు ఘన నివాళి

▶ వార్త 4లో..

బలం లేనప్పటికీ మేయర్‌పై అవిశ్వాసం

▶ వార్త 2లో..

వార్త మెయిన్‌లో..

విన్యాసాల్లో పాల్గొన్న భారత్ - యుఎస్ నావికులు

టైగర్ ట్రయంఫ్

నావికా విన్యాసాలు ప్రారంభం

పూర్ణా మార్కెట్ ఆశీలుపై దుమారం

- నిబంధనలకు విరుద్ధంగా వసూళ్లు
- పట్టించుకోని జివిఎంసి పాలకవర్గం
- ఇన్‌ఛార్జి కమిషనర్‌కు ఫిర్యాదు

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

విశాఖ నగర నడిబొడ్డునగల ప్రధాన మార్కెట్ సర్దార్ వల్లభాయ్ పటేల్ (పూర్ణా మార్కెట్)లో జివిఎంసి నిబంధనల ఉల్లంఘనలకు హద్దేలేకుండా పోతోంది. వేలం పాటలో దక్కించుకున్న వారు ఒకవైపు, వేలం పాటతో నిమిత్తం లేకుండా ఆశీలు వసూలు చేసే వారు మరోవైపు రెండు పార్శ్వాలు నిత్యం ఇక్కడ ఉంటాయి. ఏదిఏమైనా అంతిమంగా జివిఎంసి ఆదాయానికి గండికొట్టడమే ఈ కాంట్రాక్టర్ల పనిగా ఉంది. జివిఎంసి కౌన్సిల్‌లో నిరంతరం ఈ వ్యవహారాలపై చర్చ సాగుతున్నా చర్చ చర్చే...దోపిడీ దోపిడీయే అన్నట్టు సాగుతూనే ఉంది. తాజాగా ఇలాంటి దుమారం మరొకటి రేగింది. ఆర్థిక సంవత్సరం అంతా ఒకరు, ఆ తర్వాత మరొకరు ఇలా పూర్ణామార్కెట్‌లో ఆశీల వసూలుకు కాంట్రాక్టు దక్కించుకుంటూ ఉంటారు. ముఖ్యంగా జివిఎంసి పాలకులు సైతం అధికారంలో ఎవరుంటే వారికి వత్తాసు పలుకుతూ.. రెవెన్యూ విభాగం వారు 'తిలాపాపం తలా పిడికెడు' అన్న చందంగా నిబంధనలను గాలికొదిలేయడం ఆనవాయితీగా మారిపోయింది. అధికార పార్టీకి మిగతా 2లో..

అరుణాంజలి

శ్రీ కొసరాజు వెంకటేశ్వరరావు గారు (లేటు)

మరణం : 02-04-1982

మీరు మాకు దూరమై 43 సంవత్సరాలైనా మీ జ్ఞాపకాలు చెదిరిపోలేదు.

మీ ఆశయాలబాటలో ఎల్లప్పుడూ ముందుకి వెళుతూనే ఉంటాం..

ఇట్లు

మీ.. 2వ కుమారుడు : కొసరాజు స్వతంత్ర కుమార్, కోడలు : రాణీ ప్రమీల

మనమరాలు : వాలెంటీనా బండి, భర్త : సురేంద్ర బండి

మనమడు : కృషి బండి - మనమరాలు : నిశ్చల బండి

మీ.. 4వ కుమారుడు : కొసరాజు సుధాకర్ కోడలు : శారద

మనమల్లు : అజయ్, అశోక్

బలం లేనప్పటికీ మేయర్‌పై అవిశ్వాసం

వైసిపి జిల్లా అధ్యక్షులు అమర్‌నాథ్

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : కూటమికి బలం లేకపోయినా మేయర్‌పై అవిశ్వాస తీర్మానం పెట్టిందని, అధికారంలో ఉన్నామన్న ధైర్యంతోనే ఆ పార్టీ నాయకులు అవిశ్వాసం పెట్టారని వైసిపి విశాఖ జిల్లా అధ్యక్షులు, మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ అన్నారు. కూటమి నేతల ప్రలోభాలపై జిల్లా కలెక్టర్‌కు మంగళవారం వైసిపి నేతలు ఫిర్యాదు చేశారు. వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో అమర్‌నాథ్‌తో పాటు మాజీ ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ, పార్టీ ఉత్తర నియోజకవర్గం ఇన్‌ఛార్జి కెకె.రాజు, గాజువాక ఇన్‌ఛార్జి తిప్పల దేవన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే చింతలపూడి వెంకటరామయ్య, పార్టీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు పేడాడ రమణి కుమారి, రవి రెడ్డి తదితరులు ఉన్నారు.

అనంతరం అమర్‌నాథ్ మీడియాతో మాట్లాడుతూ అవిశ్వాసం పెట్టేందుకు కూటమికి తగిన బలం లేదన్నారు. వైసిపి కార్పొరేటర్లను ప్రలోభాలకు, బెదిరింపులకు గురి చేస్తున్నారన్నారు. కార్పొరేటర్ల ఇంటికి పోలీసులను పంపి కుటుంబ సభ్యులను బెదిరిస్తున్నారన్నారు.

కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న అమర్‌నాథ్, ధర్మశ్రీ తదితరులు

పోలీసులంటే టిడిపి కార్యకర్తలు కాదని, సమాజ శ్రేయస్సు కోసం పాటుపడేవారని తెలిపారు. నేడు పోలీసులు డ్యూటీలు చేస్తున్నారా లేదా టిడిపికి ప్రైవేట్ సెక్యూరిటీలా పని చేస్తున్నారా ? అని ప్రశ్నించారు.

మళ్లీ వైసిపి అధికారంలోకి వస్తుందని, కొంతమంది పోలీసులు టిడిపి కార్యకర్తల్లా పని చేస్తామంటే కుదరదని అన్నారు. పోలీసులు అంబేద్కర్ రాజ్యాంగం ఫాలో అవుతున్నారా, లోకేష్ రెడ్ బుక్ రాజ్యాంగం ఫాలో అవుతున్నారా అని ప్రశ్నించారు. విశాఖలో ఇష్టానుసారంగా భూములను ప్రయివేటుకు కట్టబెడుతున్నారన్నారు. ఈ క్రమంలోనే 99 ఏళ్లకు లులూ ఒప్పందం కుదిరిందని తెలిపారు. రూ.1500 కోట్ల విలువైన భూములను ఆ సంస్థకు అప్పనంగా కట్టబెట్టారని విమర్శించారు.

మొదటి పేజీ తరువాయి..

కెజిహెచ్‌లో సూపర్ స్పెషాలిటీ ఓపీ సేవలు ప్రారంభం

ప్రతి సోమవారం నుంచి శనివారం వరకూ ఉంటాయని, ఆదివారం సెలవుదినంగా ఉంటుందని అన్నారు. ఈ నూతన సేవలను ఉత్తరాంధ్ర జిల్లాలతో పాటు ఇతర ప్రాంతాల నుంచి వచ్చే రోగులంతా సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. రక్త పరీక్షలు, ఇతర స్కానింగ్‌లు, ఎక్స్‌రేలు సైతం సకాలంలో అందేలా తగు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. రోగులకు ఏదైనా ఇబ్బందులుంటే తమ దృష్టికి తీసుకురావాలని, ఇన్ పేషెంట్ రోగులు, వారి సహాయకులకు సైతం అన్ని వసతి సదుపాయాలు కల్పిస్తున్నట్లు వెల్లడించారు.

పూర్ణా మార్కెట్ ఆశీలుపై దుమారం

చెందిన వ్యక్తి ఒకరు ఆశీల వసూలు కాంట్రాక్టు దక్కించుకున్నట్టుగా చెబుతూ ముందుకెళ్లడం ఇప్పుడు చర్చనీయాంశమవుతోంది. జివిఎంసి ఆర్డర్ కాపీ లేకుండా, స్టాండింగ్ కమిటీ అనుమతి లేకుండా, ఎలాంటి అధికారిక ప్రొసీడింగ్స్ లేకుండానే వసూళ్ల దందాకు దిగడం జివిఎంసి ఆదాయానికి పెద్ద ఎత్తున గండి కొట్టడమేనన్న విమర్శలు పూర్ణామార్కెట్ వ్యాపారులు, స్థానికుల నుంచి వినిపిస్తున్నాయి. జివిఎంసి పెట్టిన సూన్ బోర్డుల ప్రకారం కారుకు రూ.10 వసూలు చేయాల్సి ఉండగా సదరు కొత్తగా ప్రవేశించిన వ్యక్తి రూ.20 వసూలు చేయడం, చిరు వ్యాపారుల స్టాల్స్ వద్ద దందా సాగిస్తున్న వైనంపై స్వయంగా జివిఎంసి ఇన్‌ఛార్జి కమిషనర్‌కు మంగళవారం ఫిర్యాదులు వెళ్లాయి.

తాజాగా ఏం జరుగుతోంది ?

2024-25 ఆర్థిక సంవత్సరానికి కాంట్రాక్టును వేలం పాటలో దక్కించుకున్న శ్రీరామమూర్తి అనే వ్యక్తి మంగళవారం జివిఎంసి కమిషనర్‌కు ఫిర్యాదు చేస్తూ 8 నెలలకుగానూ తాను గత ఆర్థిక సంవత్సరంలో పూర్ణామార్కెట్ ఆశీలు వసూలు కాంట్రాక్టు పొందినట్లు పేర్కొన్నారు. అయితే చివర రెండు నెలలకుగానూ స్టాండింగ్ కమిటీ సంతకాలు లేనందున జివిఎంసి రెవెన్యూ అధికారులు తనను ఆపేశారని వెల్లడించారు. అయితే 2025-26 సంవత్సరానికిగానూ రూ.81 లక్షలకు బుచ్చ శ్రీను అనే వ్యక్తి ఆశీలు పాడారని, జివిఎంసి నుంచి ఎలాంటి ప్రొసీడింగ్ ఆర్డర్‌లూ దానికి లేవంటూ కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. ఎవరైనా ప్రశ్నిస్తే జివిఎంసి, రెవెన్యూ అధికారుల ఆదేశాల ప్రకారం చేస్తున్నానంటూ దౌర్జన్యానికి దిగుతున్నాడంటూ ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇదిలా ఉండగా గ్యాంగ్ వేజ్ గంపలను తీయించేయడంతో పేద చిరు వ్యాపారులంతా ఇటీవల వరకూ ఆందోళన చేశారు. ఒక్కొక్కరి నుంచి తాను గతంలో రూ.10 (కారుకు కూడా) వసూలు చేస్తే తాజా కాంట్రాక్టరు అందరి నుంచీ అదనంగా రూ.10 అంటే రూ.20 వసూళ్లు ఎలా చేస్తాడంటూ ఫిర్యాదులో పేర్కొనడంతో ఆ విషయమై చర్చ నడుస్తోంది.

చలివేంద్రం వద్ద కార్మికులు, ప్రజలు

సిఐటియు ఆధ్వర్యాన చలివేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : ఎండలు తీవ్రంగా ఉండడంతో కార్మికుల, పాదచారుల దాహార్తిని తీర్చడం కోసం సింగ్ హోటల్ జంక్షన్‌లో సిఐటియు అనుబంధ శ్రీశ్రీ కనకదుర్గ భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మంగళవారం సంఘం నాయకులు సిమ్మ నాయుడు ఆర్థిక సాయంతో చలివేంద్రం ఏర్పాటు చేశారు. మహిళా నాయకురాలు లక్ష్మి చేతుల మీదుగా మజ్జిగ అందజేశారు. పలువురు మహిళలతో పాటు భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు కె.నర్సింగరావు మాట్లాడుతూ వేసవి తాపానికి దాహం తీర్చిన వాడే నిజమైన మానవతావాది అని భవన నిర్మాణ కార్మికులు నిరూపించుకున్నారని తెలిపారు. సిమ్మ నాయుడు దాతృత్వాన్ని కొనియాడారు. ఆయన స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ మానవత్వాన్ని చాటుకోవాలన్నారు.

డాక్యుమెంట్స్ పోయినవి

నేను కొయ్య దుర్గరాజు, తండ్రి(లేటు) కొయ్యపేరయ్య డో.నెం. 11 పార్వతి నగర్, చిన ముసిడివాడ పెందుర్తి మండలం, విశాఖ జిల్లా.
కొయ్య పేరయ్య పేరు గల ఓరిజనల్ డాక్యుమెంట్ నెంబర్-598/1992
పార్వతి నగర్ నుండి శివాజీ పాలెం ఇల్లు మారు సమయంలో పోయినది. డాక్యుమెంట్ దొరికిన వారు కింద నెంబర్ సంప్రదించగలరు.
సెల్ : 94405 64448

సమతుల ఆహారంతో ఆరోగ్య రక్షణ

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : శీతాకాలం నుంచి వసంతకాలం (సంధి కాలం)కు మారుతున్నప్పుడు కాలానుగుణ అనారోగ్య సమస్యలను నివారించడానికి సమతుల ఆహారం తీసుకోవడం అవసరమని, తద్వారా ఆరోగ్య రక్షణ సాధ్యపడుతుందని ప్రముఖ ఆయుర్వేద నిపుణులు డాక్టర్ మధుమిత కృష్ణన్ అన్నారు. నగరంలోని ఓ హోటల్‌లో కాలిఫోర్నియా ఆల్మండ్స్ ఆధ్వర్యంలో మారుతున్న కాలం దృష్ట్యా ఆరోగ్య మార్పులపై నిర్వహించిన వర్క్ షాప్‌లో ఆమె మాట్లాడుతూ ఉష్ణోగ్రత హెచ్చుతగ్గులు జీర్ణక్రియను బలహీనపరుస్తాయని, రోగనిరోధక శక్తిని తగ్గిస్తాయని అన్నారు.

ఈ దశలో ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి నెయ్యి, కూరగాయల సూప్‌లు, ఆకుకూరలు, బాదం వంటి ప్రోటీన్ సహజ వనరును రోజువారీ ఆహారంలో చేర్చుకోవాలన్నారు. వివిధ ఆకుకూరలు, బాదం తరహా తృణధాన్యాలు, ఇతర పోషకాహార పదార్థాలతో ఏడు రోజుల ఆయుర్వేద ఆహార ప్రణాళికను వివరించారు.

ఘనంగా ఉత్కల్ దివస్

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : ఉత్కల్ సాంస్కృతిక సమాజ్ ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం ఆల్ ఇండియా రేడియో స్టేషన్ సమీపంలోని ప్రాంగణంలో ఉత్కల్ దివస్ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఉత్కల్ గౌరాబ్ మధుసుదాన్ దాస్, ఉత్కలనీ గోపాబాధి దాస్, కృష్ణ చంద్ర గజపతి మహారాజ్‌లకు తొలుత నివాళులు అర్పించారు. డాక్టర్ రాజేంద్ర కుమార్ ప్రధాన అతిథిగా, తూర్పు కోస్తా రైల్వే అదనపు డివిజనల్ మేనేజర్ మనోజ్ కుమార్ సాహూ గౌరవ అతిథిగా హాజరయ్యారు. ఒడియా ఫుడ్ ఫెస్టివల్, హేండ్లూమ్ బజార్‌ను జితేంద్ర కుమార్ నాయక్ ప్రారంభించారు. ఈ వేడుకల్లో ఉత్కల్ సమాజ్ ప్రధాన కార్యదర్శి బిమల్ కుమార్ మహంత, సమాజ్ అధ్యక్షుడు జితేంద్ర నాయక్ పాల్గొన్నారు.

ఎంవిపి రైతు బజారులో ఉన్నతాధికారుల తనిఖీలు

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : నగరంలోని ఎంవిపి కాలనీ రైతు బజారును ఉన్నతాధికారులు మంగళవారం ఉదయం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలో రాష్ట్ర స్పెషల్ చీఫ్ సెక్రటరీ రాజశేఖర్, విశాఖ జిల్లా జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ తదితరులు పాల్గొన్నారు. వారు రైతు బజార్‌లోని రైతులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వారికి అందుబాటులో ఉన్న రవాణా సదుపాయాలు, వారి ఉత్పత్తుల ధరలు తదితరాలను అడిగి తెలుసుకున్నారు. రైతు బజార్లలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రైతు బజార్ ఎస్టేట్ అధికారి వరహాలు, సిబ్బంది కనకరాజు, రైతులు, వినియోగదారులు పాల్గొన్నారు.

IN THE HON'BLE COURT OF THE II ADDL. DISTRICT JUDGE AT: VISAKHAPATNAM O.S.639/2015

Between:
M/s. Shree Supraja Constructions, Rep. by its Managing Partner and Joint Managing Partner Sri P. Grahaneshwara Rao…Plaintiff
And:
Sri Potluri Srinivasa Chakravarthi and others …Defendants

SUMMONS

To,
D-5: Kanumuri Savithramma,
W/o. Late Subba Raju,
R/at D.No.50-97-13,
Seethammadhara,
Visakhapatnam-13

Please take notice that the above named plaintiff filed the above suit for cancellation of the sale deed dated 24-11-2013 and for other reliefs against you and others. You are hereby notified that the suit now stands adjourned to **22-04-2025** for your appearance at **10:30 A.M.** You are hereby directed to appear in person or through a counsel and present your defence with all relevant documents. Please note that if you do not appear on that date, the Court will set you exparte and proceed to pass orders on the material available.

(By Order of the Hon'ble Court)
M.N. ADITYA
D.UMA RAJYA LAKSHMI
Advocates, Visakhapatnam.
Cell: 9848016178, 9848069303.

SUIT SUMMONS

IN THE COURT OF THE HON'BLE II ADDL. DIST.JUDGE::GUNTUR
O.S.No:409 / 2014

Between:
1)Yenuganti Chechaiah(Died), 2)Nalluri Damodara & Others. .....Plaintiffs
AND
Ahammad Ali Khan & Others. ...Defendants
To,
D-7: Ayesha Begum,W/o.late Khadar Ali Khan,
D-8: Niyaaz Ali Khan S/o late Khadar Ali Khan,
D-9: Riyaz Ali Khan,S/o. late Khadar Ali Khan, All are R/o.HIG 1-25, Sagar Nagar, Near Sagar Arch, Visakhapatnam Urban, Visakhapatnam Dist.

పై నెంబరు దావాలో 7నుండి 9 ప్రతివాదులైన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారు మీకు Substitute Service ద్వారా పేపరులో ప్రకటన ద్వారా తెలియపరచమని ఆర్డరువేయగా, సదరు ఆర్డరు ప్రకారము మీరు **ది:17-04-2025**న **ఉ.గం.10-30 ని.**లకు పై తెలిపిన కోర్టునకు మీరు స్వయంగా కానీ, మీ అడ్వకేటు ద్వారా గానీ హాజరు అయి మీ ఆక్షేపణలు తెలియపరచుకొన వలయును. లేనియెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడునని తెలియపర్చడమైనది.
(శ్రీ కోర్టు వారి అనుమతితో)
వాయిదా తేదీ:17-04-2025.

GUTTA VR LAW ASSOCIATES
VANUKURI SRINIVASA REDDY,
VANUKURI VENKATA SUBBA REDDY,
Advocates for Plaintiffs,Opp.Dist.Court, Guntur,Cell: 9848342047,9177646766

IN THE HON'BLE COURT OF THE II ADDL. CIVIL JUDGE (SENIOR DIVISION) AT: VISAKHAPATNAM E.P. 118/2024 in O.S. 136/2018

Between:
Nelli Venkata Setty …D.Hr/Plaintiff
And:
1) Katru Mary Jyothi,
2) The General Manager (Finance), Administrative Building Visakhapatnam Steel Plant, Visakhapatnam …J.Drs/Defendants

NOTICE

To,
JDR No.1: Katru Mary Jyothi,
W/o. Joseph Kujeir, Christian,
52 years, Employee in Visakhapatnam Steel Plant,
R/at D.No.3-278/2, Road No.1,
Jabilly Hills, VSGH Road,
Aganampudi, Visakhapatnam,
working as HR Personnal Contracts,
EMP. No.117842, Steel Plant,
Visakhapatnam.

Please take notice that the above named D.Hr/plaintiff filed the above E.P. against and the matter stands posted to **17-04-2025** for your appearance. You are hereby required to appear before the Hon'ble Court either in person or through duly instructed Advocate on **17-04-2025** at **10:30 A.M** in the above Court, failing which the Hon'ble Court is decided under the Court of law.

(By Order of the Hon'ble Court)
K.P. DESAI,
Advocate
Visakhapatnam,
Cell: 9296902943.

IN THE COURT OF THE HON'BLE II ADDL. DISTRICT JUDGE AT: VISAKHAPATNAM O.S.200/2007

Between:
Nekkanti Satyanarayana Murthy (Died) & another …Plaintiffs
And:
Nimmakayala Ratnamamba (Died) & others …Defendants

Summons to the 8th to 12th Defendants in O.S.200/2007 filed under Order 5 Rule 20 of C.P.C.

To,
D-8: Karasi Jagannadha Rao,
S/o. late Panchamukeswara Rao,
R/at D.No.48-8-16, Srinagar,
Visakhapatnam.
D-9: Karasi Kuldeep Kumar,
S/o. Jagannadha Rao, R/at D.No.48-8-16,
Srinagar, Visakhapatnam.
D-10: Smt. Rokkam Padma Priya,
W/o. Ashwin Prasad, R/at D.No.48-8-16,
Srinagar, Visakhapatnam.
D-11: Smt. Kasari Jaya Priya,
W/o. Late Gopi, R/at D.No.48-8-16,
Srinagar, Visakhapatnam.
D-12: Karasi Panchamukesh,
S/o. Jagannadha Rao, R/at D.No.48-8-16,
Srinagar, Visakhapatnam.

Please take notice that the above suit was filed by the plaintiffs against one Nimmakayala Ratnamamba and others including all of you and the same is stands posted to **11-04-2025** for your appearance. Therefore, you are hereby summoned to appear in the above Court either in person or through an Advocate on **11-04-2025** at **10:30 A.M** in default of your appearance on that day, the matter will be determined in your absence.

(By Order of the Hon'ble Court)
G. RAMA CHANDRA RAJU,
M. Yeshwanth Varma,
K. Manaswini & B. Rajeswari
Advocates
Flat No.1, Garuda Enclave,
Dandu Bazar, Visakhapatnam-02.

సిపిఎం అఖిల భారత మహాసభల సందర్భంగా..

పలుచోట్ల పతాకావిష్కరణలు

సిపిఎం జగదాంబ కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరణలో సిహెచ్.నర్సింగరావు తదితరులు

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : ఈ నెల 2 నుంచి 6వ తేదీ వరకు మధురై వేదికగా జరగనున్న సిపిఎం 24వ అఖిల భారత మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ మంగళవారం సిపిఎం జగదాంబ జోన్ కమిటీ ఆధ్వర్యంలో పలు ప్రాంతాల్లో జెండా ఆవిష్కరణలు జరిగాయి. పార్టీ జగదాంబ ఆఫీసు వద్ద జెండాను సీనియర్ నాయకులు సిహెచ్.నర్సింగరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు దేశంలో బడా పెట్టుబడిదారులు, మతతత్వవాదుల పాలన కొనసాగుతోందని, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను అమలు చేస్తున్నారని, వీటికి ప్రత్యామ్నాయ విధానాన్ని చూపించడమే ఈ మహాసభ లక్ష్యమని అన్నారు. ప్రపంచంలో జరుగుతున్న పరిణామాలను తెలియజేశారు. ట్రంప్ అధికారంలోకి వచ్చిన తర్వాత దుందుడుకు విధానాలను అమలు చేస్తున్నారని, సోషలిస్ట్ దేశమైనటువంటి క్యూబాపై ఆంక్షలు విధించడం, ఇతర దేశాలపై దిగుమతుల సుంకాలు పెంచడం, దాడులు చేయడం వంటివి చేస్తున్నారని, ఈ సామ్రాజ్యవాదాన్ని వ్యతిరేకించడంలో దేశ ప్రజానీకం ముందుండాలని కోరారు. దేశ ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేస్తున్న సరళీకరణ విధానాలను ఎప్పటికప్పుడు ఎండగట్టడంలో 1991 నుంచి సిపిఎం అగ్రభాగాన నిలిచిందన్నారు. ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనారిటీ, మహిళల హక్కులు కాపాడేందుకు, రాజ్యాంగ పరిరక్షణ కోసం ఈ మహాసభలో కార్యాచరణ రూపొందించి అమలు చేస్తామని తెలియజేశారు. కార్మికుల, కష్టజీవుల రాజ్య స్థాపనకు, వర్గరహిత సమాజం కోసం సిపిఎం చేస్తున్న కృషిలో ప్రజలంతా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు ఆర్‌కెఎస్‌వి.కుమార్, పి.మణి, ఎం.సుబ్బారావు, ఎస్.జ్యోతీశ్వరరావు, ప్రదీప్, జోన్ నాయకులు క్రి చంద్రశేఖర్, వై.రాజు, కెవిపి.చంద్రమౌళి, జి.పోలేశ్వరరావు పాల్గొన్నారు.

పంది మెట్ట జంక్షన్‌లో జరిగిన కార్యక్రమంలో జట్లయ్య అరుణ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో కె.నరసింగరావు, పి.మణి, కెవిపి.చంద్రమౌళి, ఆర్.గోవిందరావు, ఆర్.వరలక్ష్మి, బి.సత్యవతి, సరస్వతి, శ్రీనివాస్, దుర్గ పాల్గొన్నారు.

అనకాపల్లిలో....

అనకాపల్లి : సిపిఎం అనకాపల్లి జిల్లా కార్యాలయం వద్ద జరిగిన పతాకావిష్కరణ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్.శంకరరావు, జిల్లా కమిటీ సభ్యులు వివి.శ్రీనివాసరావు, అల్లు రాజు, బి.ఉమామహేశ్వరరావు, నాయకులు కె.తేలయ్యబాబు, కె.ఈశ్వరరావు, కె.సుభాషిణి పాల్గొన్నారు.

గాజువాక : సిపిఎం జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని కోరుతూ బిహెచ్ఇఎల్ ఎడిఎం గేటు ఎదురుగా సిపిఎం ఆధ్వర్యాన పార్టీ జెండాను సీనియర్ నాయకులు ఎస్.జగన్నాధరావు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిటిపి.ప్రకాష్, ఎస్.రమణ, సీతన్ననాయుడు, వి.విజయ, కొల్లి దేవుడు, డి.లక్ష్మి, కె.నారపరెడ్డి, ఎస్.చిన్నమ్మలు, జి.చిన్నబాబు, బి.కృష్ణమూర్తి పాల్గొన్నారు.

కరాస: మర్రిపాలెం జ్యోతినగర్ వద్ద సిపిఎం జెండాను సీనియర్ నాయకులు జయలక్ష్మి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తెలుగు రమణ, సుజాత, మూర్తి, హేమలత, సుమిత్ర, శేషగిరి, సత్యనారాయణ, నాగేశ్వరరావు, దుర్గారావు, సూర్యనారాయణ, తేజ, పావని, నాని, తత్తర్లు చిన్ని, శంకర్, కలీం పాల్గొన్నారు.

మాధవధార : సిపిఎం కంచరపాలెం జోన్ ఆఫీస్, ఏకలవ్య కాలనీ, 104 ఏరియాలో సిపిఎం జెండాలను ఎగురవేశారు. కంచరపాలెం ఆఫీసు వద్ద సిపిఎం సీనియర్ నాయకులు ఎస్.అప్పలరాజు, 104 ఏరియా వద్ద ఎం.జయలక్ష్మి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో

కంచరపాలెంలో....

సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బి.పద్మ, జోన్ కార్యదర్శి బొట్టా ఈశ్వరమ్మ, ఒ.అప్పారావు, ఎం.ఈశ్వరరావు, ఎస్.శ్రావణ్, ఎస్.సోమేశ్వరరావు, పి.వెంకట్రావు, పి.శారద, కె.కుమారి, కె.చంద్రకళ పాల్గొన్నారు.

ఉక్కునగరం : జివిఎంసి 79వ వార్డులో సిపిఎం సీనియర్ నాయకులు పిడి.నాయుడు జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో సిపిఎం 79వ వార్డు కార్యదర్శి వివి.రమణ, నాగిరెడ్డి అప్పారావు, వై.రాము, నాయుడు, కెవి.రమణ, రాజులమ్మ, నారాయణమ్మ, చల్లారావు, నూకరాజు, జి.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

మర్రిపాలెంలో....

జిఎస్.అగ్రహారం లే-అవుట్‌ను అభివృద్ధి చేస్తాం : గంటా

ప్రజాశక్తి-ఆనందపురం : ఎంవిపి.కాలనీ, మధురవాడ మిథిలాపురి లే-అవుట్‌లకు దీటుగా ఆనందపురం మండలంలోని రామవరం పంచాయతీ గంగసాని అగ్రహారం లే-అవుట్‌ను అభివృద్ధి చేస్తామని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు చెప్పారు. ఫల సాయాన్ని సైతం వదులుకుని 245 ఎకరాల భూములిచ్చిన రైతులు 9 ఏళ్ల ఎదురు చూపులకు తెర పడిందని తెలిపారు. మండల కార్యాలయంలో రైతులు, విఎంఆర్‌డిఎ అధికారులతో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, హైవే నుంచి లే-అవుట్‌కు 80 అడుగుల రోడ్డును నిర్మించాలని అధికారులకు సూచించారు. ఎన్నో ఏళ్ల క్రితం భూములిచ్చి దాని ద్వారా రావాల్సిన లబ్ధి కోసం ఓపికగా ఎదురుచూస్తున్న రైతులకు మరింత లాభం కలిగేలా నిర్ణయం తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు, మున్సిపల్ మంత్రి పి.నారాయణ తనకు చెప్పారని వివరించారు. గూగుల్, టీసీఎస్ వంటి అనేక అత్యున్నత సంస్థలు విశాఖకు రానున్న నేపథ్యంలో ఈ ప్రాంతంలో స్థలాలకు డిమాండ్ పెరుగుతుందని చెప్పారు. భవిష్యత్తులో ల్యాండ్ పూలింగ్ చేసినప్పుడు ప్రజలకు నమ్మకం కలిగించేలా రైతులకు త్వరితగతిన స్థలాలను అందించాలని సూచించారు. గత ప్రభుత్వ హయంలో సమస్యను గాలికి వదిలేసిన నేపథ్యంలో తక్షణమే సర్టిఫికెట్లు జారీ చేసి రైతులకు న్యాయం చేయాలన్నారు. యుద్ధ ప్రాతిపదికన లే-అవుట్ అభివృద్ధి పనులు చేపట్టాలని ఆదేశించారు. విఎంఆర్‌డిఎ కమిషనర్ విశ్వనాథన్ మాట్లాడుతూ, 2016లో గృహ నిర్మాణం కోసం తీసుకున్న 245 ఎకరాల్లో 85 ఎకరాలను ప్రాథమికంగా 6 నుంచి 9 నెలల్లో లే-అవుట్ వేసి రైతులకు కేటాయిస్తామని ప్రకటించారు. ఒకట్రెండు నెలల్లో ల్యాండ్ పొజిషన్ సర్టిఫికెట్లు జారీ చేస్తామని తెలిపారు. 25 ఎకరాలు ఉన్న డి.ఫారం భూములకు 450 గజాల చొప్పున కేటాయించాలని ప్రభుత్వానికి లేఖ రాశామని, సర్వే సవరణలు కూడా సరి చేసేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. రైతుల తరపున రామవరం సర్పంచ్ ఎర్ర రాజు, కె.శ్రీకాంత్‌వర్మ, అగరపు దేముడుబాబు మాట్లాడారు. విఎంఆర్‌డిఎ చీఫ్ అర్బన్ ప్లానర్ శిల్ప, అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

రూ.5 వేలు విరాళం

ప్రజాశక్తి -భీమునిపట్నం : గ్రామ దేవత శ్రీనూకాలమ్మ నిధికి మున్సిపల్ హైస్కూల్ విశ్రాంత హెచ్ఎం చెట్టి సింహాచలం మంగళవారం రూ.5 వేలు విరాళం అందించారు. ఈ మేరకు టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు కు విరాళం ఇచ్చినట్లు సింహాచలం తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ చెట్టి అశోక్ చక్రవర్తి, పిట్ట వెంకటరావు, చురకల రమణ, కొక్కిరి అప్పన్న పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-మధురవాడ : అనన్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యాన ఎండాడ-రుషికొండ మార్గంలోని స్కై లైన్ అపార్ట్‌మెంట్ వద్ద చలివేంద్రాన్ని మంగళవారం జనసేన నాయకులు శాఖరి శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు శాఖరి మురళీకృష్ణ మాట్లాడుతూ, వేసవి ముగిసే వరకు చలివేంద్రం ఉంటుందని తెలిపారు.

నేరాలు ఘోరాలు

180 కిలోల గంజాయి పట్టివేత

ప్రజాశక్తి-పెందుర్తి : ఒడిశా నుండి నాసిక్ తరలిస్తున్న 180 కిలోల గంజాయిని పెందుర్తి పోలీసులు పట్టుకున్నారు. దీనికి సంబంధించి ఎసిపి పృథ్వీతేజ వివరాలు వెల్లడించారు. పెందుర్తి మండలం రాజయ్యపేట వద్ద పోలీసులు తనిఖీ చేపట్టగా మినీవ్యాన్‌లో 180 కిలో గంజాయిని తరలించడాన్ని గుర్తించారు. వ్యాన్‌లో ఉన్న ఐదుగురిని అదుపులోకి తీసుకున్నారు. మరో ఇద్దరు పరారయ్యారు. గంజాయి తరలిస్తున్న మినీ వ్యాన్‌కు ముందు రెండు మోటార్ సైకిళ్లతో పైలట్‌లు వెళ్లడం విశేషమని ఎసిపి పేర్కొన్నారు.

సముద్రస్నానం చేస్తూ వ్యక్తి మృతి

ప్రజాశక్తి -భీమునిపట్నం : స్థానిక బీచ్‌లో స్నేహితులతో కలిసి సముద్ర స్నానం చేస్తున్న క్రమంలో ఊపిరాడక ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన సోమవారం సాయంత్రం చోటు చేసుకుంది. అదే రోజు రాత్రి సుమారు 11 గంటలకు మృతుని బంధువులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. విజయనగరం జిల్లా గజపతినగరం మండలం, మరుపల్లి గ్రామం గెద్దవీధికి చెందిన గెద్ద పరదేశి (40), తన స్నేహితులు శ్రీను, సత్యనారాయణ, శంకర్, మణితో కలిసి రెండు మోటారు సైకిళ్లపై భీమిలి వచ్చారు. వీరంతా సాయంత్రం వేళ సముద్రంలో స్నానం చేస్తుండగా పరదేశి అయాసానికి గురై ఊపిరాడక పోవడంతో ఒడ్డుకు వచ్చాడు. గమనించిన స్నేహితులు వెంటనే ఒడ్డుకు వచ్చి సపర్యలు చేసి భీమిలిలోని సామాజిక ఆరోగ్య కేంద్రానికి తీసుకెళ్లారు. అప్పటికే అతను మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. మృతుని అన్నయ్య నారాయణరావు ఫిర్యాదు మేరకు హెడ్‌కానిస్టేబుల్ అమ్మోరు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతుడు మరుపల్లిలో పాల కేంద్రాన్ని నిర్వహిస్తున్నాడు. మృతునికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. మృతదేహానికి మంగళవారం పోస్టుమార్టం నిర్వహించారు.

చేపల వేటకు వెళ్లిన వ్యక్తి మృతి

ప్రజాశక్తి -భీమునిపట్నం : జివిఎంసి నాలుగో వార్డు కాపులుప్పాడ కంబాల చెరువులో చేపల వేటకు వెళ్లిన రెడ్డీలపాలెం గ్రామానికి చెందిన వై.సంతోష్ (36) ఊబిలో చిక్కుకుని మంగళవారం మృతి చెందాడు. స్థానికులు, పోలీసుల కథనం ప్రకారం.. రెడ్డీల పాలెం గ్రామానికి చెందిన సంతోష్ మంగళవారం తెల్లవారు జామున కంబాలచెరువులో చేపలు పట్టేందుకు వెళ్లాడు. చెరువులో నీరు తగ్గడంతో ఊబిలో చిక్కుకు పోయి మృతి చెందాడు. స్థానికుల సాయంతో ఊబిలో చిక్కుకున్న సంతోష్‌ను బయటకు తీశారు. అప్పటికే అతను మృతి చెందాడు. మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం భీమిలి సామాజిక ఆరోగ్య కేంద్రానికి తీసుకెళ్లారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

తైక్వాండో క్రీడాకారులకు ఎమ్మెల్యే గంటా అభినందన

ప్రజాశక్తి -భీమునిపట్నం : ఉత్తరప్రదేశ్‌లో ఈ ఏడాది జనవరిలో జరిగిన ఓపెన్ నేషనల్ తైక్వాండో పోటీలో మూడేసి చొప్పున బంగారు, రజత, రెండు కాంస్య పతకాలను సాధించిన చోడవరం శిక్షణా కేంద్రంగా ఆరిలోవ సహస్ర స్పోర్ట్స్ అకాడమీ విద్యార్థులను స్థానిక ఎమ్మెల్యే గంటా శ్రీనివాస అభినందించారు. ఎంవిపి.కాలనీలోని ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు క్యాంపు కార్యాలయంలో ప్రతిభ చూపిన క్రీడాకారులను అభినందించినట్లు తైక్వాండో అసోసియేషన్ ఉమ్మడి విశాఖ జిల్లా ఉపాధ్యక్షులు పల్లం మురళీకృష్ణ తెలిపారు. కె.తన్విత్ ఉదయ్ రెండేసి చొప్పున బంగారు, రజత పతకాలు, జి.కారుణ్య సందీప్ బంగారు, రజత, రెండు కాంస్య పతకాలు సాధించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కోచ్ సహస్ర స్పోర్ట్స్ అకాడమీ ఫౌండర్ కె.ప్రదీప్‌కుమార్, కోచ్ జి.శేఖర్‌బాబు పాల్గొన్నారు. ప్రతిభ చూపిన వీరితో పాటు మరికొందరు ఏప్రిల్ 11 నుంచి 14 వరకు హైదరాబాద్‌లోని గచ్చిబౌలి స్టేడియంలో జరుగనున్న జాతీయ స్థాయి తైక్వాండో పోటీలకు ఎంపికైనట్లు మురళీకృష్ణ తెలిపారు.

ప్రశాంతంగా పదో తరగతి సోషల్ పరీక్ష

ప్రజాశక్తి - ఆరిలోవ : పదోతరగతి సోషల్ పరీక్ష జిల్లాలోని అన్ని కేంద్రాల్లో ప్రశాంతంగా జరిగినట్లు జిల్లా విద్యాశాఖాధికారి ఎన్.ప్రేమ్‌కుమార్ తెలిపారు. జిల్లాలో మొత్తం 28,660 మంది పరీక్షకు హాజరు కావలసి ఉండగా 28,566 మంది హాజరయ్యారు. 94 మంది గైర్హాజరైనట్లు తెలిపారు. డిఇఒ 7 పరీక్షా కేంద్రాలను, స్క్వాడ్ బృందాలు 35 కేంద్రాలను తనిఖీ చేసినట్లు పేర్కొన్నారు.

దీక్షలో కూర్చున్న పోర్టు కార్మికులు

పోర్టు ఆసుపత్రిని కాపాడుకోవాలి

ప్రజాశక్తి-సీతమ్మధార : పోర్టు ఆసుపత్రిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందని పోర్టు యూనియన్ నాయకులు బి.జగన్ అన్నారు. పోర్టు హాస్పిటల్ ప్రయివేటీకరణ ఆపాలని, టెండర్ రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఆసుపత్రి వద్ద చేపట్టిన రిలే నిరాహారదీక్షలు మంగళవారం నాటికి 183వ రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షలో ఆయన మాట్లాడుతూ, ఏటా రూ.వందల కోట్లు లాభాలు ఆర్జిస్తున్న పోర్టు ఉద్యోగుల ఆరోగ్యాన్ని వ్యాపారం చేయటం సమంజసం కాదన్నారు. ఈ సంవత్సరం సుమారు రూ.800 కోట్లు లాభాలు వచ్చాయని, దాంట్లో నాలుగో వాటా ఖర్చుపెట్టినా హాస్పిటల్లో ఖాళీగా ఉన్న డాక్టర్లు, సిబ్బందిని నియమించవచ్చని తెలిపారు. ఈ రకంగా ఆలోచించకుండా ప్రయివేటుకు దారాదత్తం చేయాలని ఆలోచించడం దుర్మార్గం అన్నారు. పోర్టు యాజమాన్యం వద్ద రిజర్వ్ ఫండ్, వేల ఎకరాల భూమి ఉందన్నారు. ప్రయివేటీకరణపై తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు జె.సత్యనారాయణ నాయుడు, కె.సత్యనారాయణ, రాఘవులు, తదితరులు పాల్గొన్నారు.

స్టీల్‌ప్లాంట్ పరిరక్షణకు కృషిచేయాలి

ప్రజాశక్తి-ఉక్కునగరం : విశాఖ స్టీల్‌ప్లాంట్ పరిరక్షణకు కూటమి ప్రభుత్వం కృషిచేయాలని ఐఎన్‌టియుసి నాయకులు నీరుకొండ రామచంద్రరావు కోరారు. స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యాన కూర్మన్నపాలెంలో చేపట్టిన దీక్షలు మంగళవారం నాటికి 1510వ రోజుకు చేరుకున్నాయి ఈ దీక్షల్లో స్టీల్‌ప్లాంట్‌లోని వివిధ విభాగాలకు చెందిన ఐఎన్‌టియుసి కార్మికులు కూర్చున్నారు. ఈ సందర్భంగా రామచంద్రరావు మాట్లాడుతూ, స్టీల్‌ప్లాంట్‌ను పరిరక్షిస్తామని ఎన్నికల్లో చెప్పి అధికారంలోకి వచ్చిన టిడిపి, జనసేనలు నేడు మిన్నకుండిపోవడం దుర్మార్గమన్నారు. ఆరు నెలలుగా కార్మికులకు సరిగా వేతనాలు చెల్లించడం లేదని ఆవేదన వ్యక్తంచేశారు.

కంటి పరీక్షలు చేస్తున్న నేత్రవైద్యులు

ఉచిత కంటి వైద్య శిబిరం

ప్రజాశక్తి- గాజువాక : జివిఎంసి 76వ వార్డు పరిధి రామచంద్రనగర్‌లో గొల్లపల్లి సుబ్బారావు రెండో వర్ధంతి సందర్భంగా శంకర్ ఫౌండేషన్ సహకారంతో, సిఐటియు గాజువాక జోన్ కమిటీ, రామచంద్ర భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యాన ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో సుమారు 85 మంది కంటి పరీక్షలు చేయించుకున్నారు. 20 మందికి శస్త్రచికిత్సలు అవసరమని గుర్తించారు. ఈ సందర్భంగా సిఐటియు గాజువాక అధ్యక్షులు డి.రమణ మాట్లాడుతూ, సుబ్బారావు జీవితమంతా సేవా కార్యక్రమాలతోనే సాగించారని తెలిపారు. ఆయన వర్ధంతి సందర్భంగా కంటి శిబిరం పెట్టడం చాలా సంతోషంగా ఉందన్నారు. భవిష్యత్తులో సుబ్బారావు ఆశయాలను నెరవేరుస్తామన్నారు. కార్యక్రమంలో రామచంద్రనగర్ గ్రామ అధ్యక్షులు వి.నారాయణరావు, భవన నిర్మాణ కార్మికులు రాజారావు, తిర్నాదు మోహన్, శంకరరావు పాల్గొన్నారు.

సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

ప్రజాశక్తి-సీతమ్మధార: సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బాధిత లబ్ధిదారులకు స్థానిక ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు మంగళవారం పంపిణీ చేశారు. అనారోగ్యంతో బాధపడుతున్న వారికి రూ.4,50,000 చెక్కులు అందజేసినట్లు ఎమ్మెల్యే చెప్పారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు నజీర్, ఈతలపాక సుజాత, తదితరులు పాల్గొన్నారు.

సుబ్బారావుకు ఘన నివాళి

పలుచోట్ల వర్ధంతి సభలు

సుబ్బారావుకు నివాళులర్పిస్తున్న సిపిఎం కార్పొరేటర్ డాక్టర్ బి.గంగారావు తదితరులు

ప్రజాశక్తి-యంత్రాంగం

సిపిఎం నాయకులు జి.సుబ్బారావు రెండో వర్ధంతిని పలుచోట్ల మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటాలకు నాయకులు పూలమాలలు వేసి నివాలులర్పించారు.

గాజువాక : షీలానగర్‌లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో సుబ్బారావు చిత్రపటానికి జివిఎంసి 78వ వార్డు సిపిఎం కార్పొరేటర్ డాక్టర్ బి.గంగారావు, సిపిఎం గాజువాక జోన్ కార్యదర్శి ఎంరాంబాబు, వై సత్యవతి, లోకేష్, డిసిహెచ్ వెంకటేశ్వరరావు తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో గంగారావు మాట్లాడుతూ, ప్రజలకు సుబ్బారావు పర్వత శిఖరం లాంటి వ్యక్తి అని కొనియాడారు. ఆయన లేని లోటు భర్తీ చేయలేనిన్నారు. ఆయన చేసిన కృషిని మననం చేసుకోవడం, ఆయన చేసిన ప్రజా ఉపయోగకర పనులను గుర్తించుకోవడం గొప్ప విషయం అన్నారు. ఎత్తిన జెండాను చివరిదాకా కొనసాగించారన్నారు. ఎర్రజెండా అండతో కార్మికులకు, ప్రజలకు నిస్వార్థ సేవ చేశారన్నారు. దోపిడీ గురైన సమాజం కోసం పాటుపడ్డారని తెలిపారు. సిపిఎం గాజువాక జోన్ కార్యదర్శి ఎం.రాంబాబు మాట్లాడుతూ, ప్రజలు, కార్మికుల కోసం సుబ్బారావు అలుపెరగని పోరాటం చేశారన్నారు. ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి వై.సత్యవతి అధ్యక్షతన జరిగిన సభలో ఎన్.రాజేంద్రప్రసాద్, వై.వీర్రాజు, పి.వెంకటరెడ్డి తదితరులు మాట్లాడారు.

బహుమతులు ప్రదానం

సుబ్బారావు వర్ధంతి పరిష్కరించుకొని గత పది రోజులుగా గాజువాకలో నిర్వహించిన వివిధ ఆటలు పోటీల్లో గెలుపొందిన వారికి ఈ సందర్భంగా బహుమతులు అందజేశారు.

జివిఎంసి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ గాజువాక జోన్ కమిటీ ఆధ్వర్యాన జోన్ పరిధిలోని వివిధ వార్డుల్లో సుబ్బారావు వర్ధంతి నిర్వహించారు. అన్ని వార్డులలో మస్తర్ ఆఫీసుల వద్ద సుబ్బారావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఆయన ఆశ, ఆశయం కోసం కృషి చేయాలని వక్తలు పిలుపునిచ్చారు.

మధురవాడ : జివిఎంసి 5వ వార్డు పరిధి స్వతంత్రనగర్ వార్డు కార్యాలయం, 6వ వార్డు జోనల్ కార్యాలయం వద్ద జి.సుబ్బారావు వర్ధంతిని నిర్వహించారు. సుబ్బారావు చిత్రపటానికి కాకర శ్రీను పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం సుబ్బారావు పోరాట స్ఫూర్తిని కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జోన్ అధ్యక్షులు డి.కొండమ్మ, జి.కిరణ్, బి.నరసింగరావు, పి.వెంకన్న, వి.జాన్, ఐద్వా నాయకులు బి.భారతి, జి.విజయ్, కె.కొండమ్మ తదితరులు పాల్గొన్నారు.

పరవాడ : జీవీఎంసీ కాంటాక్ట్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులుగా పనిచేసిన జి.సుబ్బారావు ద్వితీయ వర్ధంతి కార్యక్రమం మండలంలోని గ్రేటర్ విశాఖ 79వ వార్డు దేశపత్రినిపాలెంలో సిఐటియు ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. సుబ్బారావు చిత్ర పటానికి సిఐటియు అనకాపల్లి జిల్లా ఉపాధ్యక్షులు గనిశెట్టి సత్యనారాయణ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కార్మికుల సమస్యలపై అలుపెరగని పోరాటం చేసిన మహోన్నతమైన వ్యక్తి సుబ్బారావు అని కొనియాడారు. ఆయన పోరాట ఫలితంగా జీవీఎంసీ కార్మికులకు వేతనాలు పెరగడంతో పాటు ఈఎస్ఐ పీఎఫ్ అమలు చేస్తున్నట్లు చెప్పారు. ఆయన ఆశయ సాధనకై ప్రతి కార్మికుడు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు వివి.రమణ, లావరాజు, బంగారమ్మ, చిట్టిబాబు, పాల్గొన్నారు.

పరవాడ మండలం దేశపాత్రునిపాలెంలో....

జివిఎంసి 5వ వార్డు పరిధిలో....

కెకె.లైన్ కార్మికుల నిరసన

డిఆర్ఎం కార్యాలయం ముందు నిరసన తెలుపుతున్న కార్మికులు

ప్రజాశక్తి-సీతమ్మధార : ఎటువంటి నోటీసూ ఇవ్వకుండా కాంట్రాక్టర్ అక్రమంగా తొలగించడాన్ని వ్యతిరేకిస్తూ అరకు కెకె.లైన్‌లో పనిచేస్తున్న 56 మంది గిరిజన కార్మికులు మంగళవారం విశాఖలోని వాల్తేర్ డివిజన్ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. రైల్వే కాంట్రాక్ట్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు వి.ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ, రైల్వే బోర్డు ప్రకటించిన జీవో ప్రకారం వేతనాలు చెల్లించాలని కాంట్రాక్టర్‌ను అడిగిన పట్టించుకోకపోవడంతో రీజినల్ లేబర్ కమిషనర్‌కు ఫిర్యాదు చేశారని కార్మికులను కాంట్రాక్టర్ విధుల నుంచి తొలగించి బెదిరింపులకు పాల్పడుతున్నాడని తెలిపారు. గిరిజనులతో కాంట్రాక్టర్ వెట్టి చాకిరి చేయించడమేకాకుండా దురుసుగా ప్రవర్తిస్తున్నారని చెప్పారు. తొలగించిన 56 మంది గిరిజన పెట్రోలింగ్ కాంట్రాక్ట్ కార్మికులకు జీవో ప్రకారం వేతనాలు చెల్లించి విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం రైల్వే ఒఎస్‌డికి వినతి పత్రం అందించారు. రీజినల్ లేబర్ ఆఫీస్‌కు వెళ్లి కమిషనర్ కలిసి కాంట్రాక్టర్‌పై చర్య తీసుకోవాలని వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో అరుకు, బొర్రా, టైడ, శివలింగాపురం స్టేషన్ నుంచి యూనియన్ నాయకులు కె.సన్యాసిరావు, గిరిజన సంఘం నాయకులు చిట్టిబాబు, దామోదర్, కృష్ణ, వెంకటరమణ, చిన్న తదితరులు పాల్గొన్నారు.

భారత రాజ్యాంగ మార్గదర్శకాలపై వర్క్‌షాప్

ప్రజాశక్తి- లీగల్ : ఆంధ్రప్రదేశ్ సివిల్ లిబరేషన్ అసోసియేషన్ ఆధ్వర్యాన 'భారత రాజ్యాంగం మార్గదర్శకాలు' అంశంపై అల్లూరి సీతారామరాజు భవన్‌లో మంగళవారం వర్క్‌షాపు నిర్వహించారు. సుప్రీంకోర్టు న్యాయవాది పొత్తూరు సురేష్‌కుమార్ మాట్లాడుతూ, రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందన్నారు. రాజ్యాంగాన్ని గౌరవించాలని ప్రాథమిక విధుల్లో నిబంధన (52 ఎ) ఉందని తెలిపారు. ఈ విషయాన్ని భారత పౌరులందరికీ తెలియజేయాలని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఎప్పుడో ఉద్బోధించారని పేర్కొన్నారు. ఇది ప్రభుత్వ విధి అయినప్పటికీ ప్రభుత్వాలు ఉదాసీనంగానే వ్యవహరిస్తున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ సివిల్ రైట్స్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు బోర అప్పలరెడ్డి, పూర్ణిమ, సభ్యులు సంతోషి, ఎయు లా కళాశాల విద్యార్థులు, పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

పంచముఖేశ్వరరావుకు సన్మానం

ప్రజాశక్తి -ఆనందపురం : మండలంలోని ఆనందపురం పంచాయతీలోని కో-ఆపరేటివ్ బ్యాంకులో పనిచేసి విరమణ పొందిన సుందరపు పంచముఖేశ్వరరావును స్థానిక నాయకులు, సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, సొసైటీ అభివృద్ధి కోసం పంచముఖేశ్వరరావు నిరంతరం శ్రమించారని కొనియాడారు. 37 సంవత్సరాలగా గుమస్తా స్థాయి నుంచి అసిస్టెంట్ సెక్రటరీ వరకు ప్రమోషన్లు పొంది అంకితభావంతో పనిచేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్.శ్రీనివాసరావు, డిసిసిబి మధురవాడ బ్రాంచ్ సూపర్‌వైజర్ శ్రీరామ్‌మూర్తి, పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు పాండ్రంకి అప్పారావు, చందక సూరిబాబు, శ్రీనాథ్ నారాయణరావు, మహంతి శివాజీ, బమ్మిడి సూర్యనారాయణ, కొట్టాడా రెడ్డి బాబు, సత్యమూర్తి, శినగం రామారావు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన ముస్లిం పెద్దలు

ప్రజాశక్తి - ఆరిలోవ : రంజాన్ పండగను పురస్కరించుకొని 13వ వార్డు కార్పొరేటర్ కెల్ల సునీత సత్యనారాయణ ఆధ్వర్యాన వార్డు ముస్లిం పెద్దలు మంగళవారం ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబును మర్యాదపూర్వకంగా కలిశారు. ముస్లిం ఆచారం ప్రకారం ఎమ్మెల్యేను సత్కరించారు.

ఆక్రమణకు గురైన

ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకోవాలి

సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వెంకన్న

ప్రజాశక్తి-దేవరాపల్లి

మండలంలోని గర్శింగి పంచాయతీ తాటిపూడి సమీపంలో ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకోవాలని, కబ్జాదారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు డి.వెంకన్న డిమాండ్ చేశారు. ప్రభుత్వ భూముల ఆక్రమణల జరిగిన ప్రాంతాన్ని మంగళవారం ఆయన పరిశీలించారు. అనంతరం వెంకన్న మాట్లాడుతూ గర్శింగి రెవెన్యూ పరిధి సర్వే నెంబర్లు (ఎల్‌పిఎం) 49లో 11 సెంట్లు, 78లో 16 సెంట్లు, 70, 69, 45 నెంబర్లలో గెడ్డ వాగు ఆక్రమణకు గురైనట్లు అధికారులు రెవెన్యూ గణాంకాల్లో వెల్లడించారని తెలిపారు. జిరాయితీ భూములకు అనుకొని ఉన్న అదే సర్వే నెంబర్లలో ఉన్న ప్రభుత్వ బంజరు, గెడ్డ, వాగు, పోరంబోకు, కొండ పోరంబోకు భూముల్లో రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఇష్టాను సారంగా రాళ్లు, బండలను పేలుడు చేసి తొలగించారని, ప్లాట్లుగా వేసి, చుట్టూ పోల్స్ నిర్మించారని పేర్కొన్నారు. అయినా రెవెన్యూ, మైనింగ్, పోలీస్ యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం విడ్డూరంగా ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రియల్ ఎస్టేట్ వ్యాపారులతో అధికారులు కుమ్మక్కై బోర్డులు పెట్టేసి చేతులు దులుపుకున్నారని, ఆక్రమణలపై ఎటువంటి చర్యలు తీసుకోలేదని పేర్కొన్నారు. ఆక్రమణ దారులకు స్థానిక అధికార పార్టీ నాయకులు సహకరిస్తున్నారని తెలిపారు. రియల్ ఎస్టేట్ వ్యాపారులు దెబ్బకు గెడ్డలు పూర్తిగా అంతరించి పోతున్నాయని, పొలాలకు చెరువులకు నీరు ప్రవహించే పరిస్థితి లేకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రాంతంలో ముందస్తు ప్రణాళిక ప్రకారమే ప్రభుత్వ భూములను ఆనుకొని ఉన్న జిరాయితీ భూములను కొనుగోలు చేసి, అనంతరం ప్రభుత్వ భూములను ఆక్రమించేస్తున్నారని తెలిపారు. జిల్లా కలెక్టర్ వెంటనే ఈ ప్రాంతాన్ని సందర్శించి ప్రభుత్వ భూముల రక్షణకు చర్యలు తీసుకోవాలని వెంకన్న డిమాండ్ చేశారు.

ఉద్యోగ విరమణ చేసిన డిఎస్‌పి అప్పారావును సత్కరిస్తున్న దృశ్యం

ఉద్యోగ విరమణ ఆత్మీయ వీడ్కోలు

ప్రజాశక్తి-అనకాపల్లి

అనకాపల్లి ఎస్‌బి డీఎస్పీగా పని చేస్తూ పదవీ విరమణ పొందిన బి.అప్పారావు, ఉషారాణి దంపతులను జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఘనంగా సత్కరించారు. అనకాపల్లి పట్టణంలోని సన్ క్యాస్టల్ కాన్ఫరెన్స్ హాల్‌లో మంగళవారం నిర్వహించిన వీడ్కోలు కార్యక్రమంలో డీఎస్పీ కుటుంబ సభ్యులు, పోలీస్ శాఖ అధికారులు, స్నేహితులు, సహచరులు పాల్గొని ఆయన సేవలను కొనియాడారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ 'మీ అంకితభావం, పట్టుదల, నిబద్ధత, విధేయత పోలీస్ శాఖకు గొప్ప మార్గదర్శకమని, సమర్థవంతంగా నిర్వహించిన విధులు తమ అందరికీ ఆదర్శప్రాయంగా ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఎస్పీ రవివర్మ, అదనపు ఎస్పీలు ఎం.దేవప్రసాద్, ఎల్.మోహనరావు, డీఎస్పీలు ఎం.శ్రావణి, పి.శ్రీనివాసరావు, వి.విష్ణు స్వరూప్, ఇ.శ్రీనివాసు, ఏవో ఏ.రామకుమార్, సిఐలు లక్ష్మణమూర్తి, బాల సూర్యారావు, లక్ష్మీ, పలువురు సిఐలు, ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

నేడు వికలాంగుల బస్ పాస్‌ల శిబిరం

ప్రజాశక్తి-పరవాడ : పరవాడ భవితే కేంద్రం వద్ద వికలాంగుల బస్ పాస్‌ల శిబిరం బుధవారం నిర్వహిస్తున్నట్లు ఎంఇఒలు దివాకర్‌రావు, సాయి శైలజ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిబిరంలో వికలాంగులకు సిటీ, రూరల్ బస్సు పాస్ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. సదరన్ సర్టిఫికెట్, ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ఫోటో తీసుకుని ఈ క్యాంపుకు రావాలని కోరారు. వికలాంగులకు ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అదనపు సమాచారం కోసం భవిత ఉపాధ్యాయులు టి.కుమారి, (9494687819), జి.శ్రీనివాస్ (9985152962) నెంబర్లకు సంప్రదించాలని కోరారు.

మన ఊరి బడిని కాపాడుకుందాం

ప్రజాశక్తి-కశింకోట : మండలంలో రామన్నపాలెం ప్రాథమిక పాఠశాల ఆధ్వర్యంలో 'మన ఊరి బడిని మనం కాపాడుకుందాం' కార్యక్రమంలో భాగంగా మంగళవారం గ్రామంలో విద్యార్థులచే ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు రమేష్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని వసతులు కల్పించారని, పిల్లలను జాయిన్ చేయాలని కోరారు.

గురుమూర్తిరెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు

ప్రజాశక్తి-సబ్బవరం : పెందుర్తి మాజీ ఎమ్మెల్యే తిప్పల గురుమూర్తిరెడ్డి జన్మదిన వేడుకలు సందర్భంగా పెందుర్తి నియోజకవర్గ వైసిపి నాయకులు గండి రవికుమార్ మంగళవారం ఆయనకు సాలువతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. గురుమూర్తి రెడ్డి స్వగృహంలో జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్, మాజీ ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ పాల్గొన్నారు.

గోకులం షెడ్లు ప్రారంభం

ప్రజాశక్తి-కశింకోట : మండలంలోని త్రిపురవానిపాలెం గ్రామంలో ఎన్‌ఆర్‌ఇజిఎస్ నిధులతో నిర్మించిన గోకులం షెడ్లను స్థానిక శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ మంగళవారం ప్రారంభించారు. అనంతరం ఎన్‌టిఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేశారు. పశువుల నీటి తొట్టెల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలోఎంపీడీఓ రవికుమార్, ఏపిఓ శ్రీనివాస్, కూటమి పార్టీల నాయకులు గొంతిని శ్రీనివాసరావు, కలిగట్ల సింహాద్రి, మహిళలు, ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

పశువుల నీళ్ల తొట్టెల నిర్మాణ పనులు ప్రారంభం

అనకాపల్లి రూరల్ : మండలంలోని చింతనిప్పుల అగ్రహారం గ్రామంలో ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టిన పశువుల నీళ్ల తొట్టెల నిర్మాణ పనులను శాసన సభ్యులు కొణతాల రామకృష్ణ, మాజీ శాసనసభ్యులు పీలా గోవింద్ సత్యనారాయణ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కొణతాల మాట్లాడుతూ మేతకు వెళ్ళిన పశువులకు నీరు దొరకక చాలా ఇబ్బందికరమైన పరిస్థితులు ఉండేవని, దీన్ని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం పశువుల నీటి తొట్టెలను నిర్మిస్తున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా పింఛను లబ్ధిదారులకు పింఛన్లు అందించారు. గ్రామంలో నిర్మాణం పూర్తి చేసుకున్న మినీ గోకులం షెడ్లును, ఫాం పాండ్ పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కూలమి నాయకులు పాల్గొన్నారు.

త్రిపురవానిపాలెంలో గోకులం షెడ్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కొణతాల

నిర్వాసితుల సమస్యలపై లోకేష్‌కు వినతి

ప్రజాశక్తి-అచ్యుతాపురం

అచ్యుతాపురం - అనకాపల్లి రోడ్డు విస్తరణ నిర్వాసితుల సమస్యలను పరిష్కరించాలని సోమవారం అచ్యుతాపురం విచ్చేసిన రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కు నిర్వాసితుల సంఘం నాయకులు ఆర్.రాము, కె.రామసదాశివరావు కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా 2013 భూ సేకరణ చట్టం ప్రకారం నిర్వాసితులకు నగదు రూపంలో నష్టపరిహారం చెల్లించాలని, పునరావాసం కల్పించిన తర్వాతే పనులు చేపట్టాలని కోరారు.

లోకేష్‌కు వినతిపత్రం ఇస్తున్న రాము

నేషనల్ సైన్స్ డేలో గురుకుల విద్యార్థుల ప్రతిభ

బహుమతులు, సర్టిఫికెట్లు చూపుతున్న విద్యార్థులు

ప్రజాశక్తి-సబ్బవరం

నేషనల్ సైన్స్ డే సందర్భంగా అటామిక్ మినరల్స్ డైరెక్టేట్ వారి ఆధ్వర్యంలో జాతీయస్థాయిలో నిర్వహించిన వ్యాస రచన, క్విజ్, పోస్టర్ ప్రజెంటేషన్ పోటీల్లో స్థానిక డాక్టర్ బిఆర్.అంబేద్కర్ గురుకుల విద్యాలయం విద్యార్థులు ప్రతిభ చూపారు. ఈ మేరకు ప్రిన్సిపాల్ ఎన్. రామకృష్ణ మంగళవారం మాట్లాడుతూ జోనల్ స్థాయిలో క్విజ్ జూనియర్ విభాగంలో కే.సుధాకర్ (8వ తరగతి) ప్రథమ స్థానంలోనూ, కే .కార్తికేయ (7వ తరగతి) ద్వితీయ స్థానంలోనూ, వ్యాసరచన సీనియర్ విభాగంలో ఏ.సుశాంత్ స్వరూప్ ద్వితీయ స్థానంలోనూ నిలిచినట్లు పేర్కొన్నారు. విజేతలకు అటామిక్ మినరల్ డైరెక్టేట్ ఇంచార్జ ఇంద్రజిత్తు పాత్ర చేతుల మీదుగా మెమొంటోలు, సర్టిఫికెట్‌లు ప్రదానం చేసినట్లు తెలిపారు. జాతీయస్థాయిలో ప్రతిభ కనబర్చిన ముగ్గురు విద్యార్థులను, గైడ్ టీచర్ డాక్టర్ టి.రాంబాబును, ప్రిన్సిపాల్ ఎన్ రామకృష్ణను డిసిఓసి ప్రభావతమ్మ అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ చిరంజీవి, తెలుగు ఉపాధ్యాయులు ఐజక్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ముగిసిన టెన్త్ పరీక్షలు

బుచ్చయ్యపేట మండలంలో పరీక్షలు రాసి వస్తున్న విద్యార్థులు

ప్రజాశక్తి-సబ్బవరం

మండలంలోని 10వ తరగతి పబ్లిక్ పరీక్షలు మంగళవారంతో ప్రశాంతంగా ముగిసాయి. ఈ సందర్భంగా స్థానిక ఎంఈఓ ఎస్.లక్ష్మణరావు మాట్లాడుతూ మండలంలోని సబ్బవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ప్రతిభ విద్యాలయం, మదర్ పబ్లిక్ స్కూల్, సన్రిడ్జ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్, రావులమ్మ పాలెం జడ్‌పిహెచ్ స్కూల్ తదితర పాఠశాలల్లో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలలో 929 మంది రెగ్యులర్ విద్యార్థులు, 11 మంది ప్రైవేటు విద్యార్థులు పరీక్షలు రాసినట్లు చెప్పారు. చివరి రోజు మదర్ పబ్లిక్ స్కూల్‌లో ఇద్దరు విద్యార్థులు గైర్హాజరైనట్లు పేర్కొన్నారు.

బుచ్చయ్యపేట : మండలంలోని దిబ్బిడి, వడ్డాది జెడ్‌పి ఉన్నత పాఠశాలలోని పరీక్షా కేంద్రాల్లో పదవ తరగతి పరీక్షల ప్రశాంతంగా ముగిసాయి. మంగళవారం సాంఘిక శాస్త్ర పరీక్ష జరిగింది. విద్యార్థులు ఉత్సాహంగా పరీక్షా కేంద్రాల నుండి ఇంటికి వెళ్లారు. పరస్పరం శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.

కోటవురట్ల : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల పాఠశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాల రెండు సెంటర్లలో నిర్వహించిన పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి, పరీక్షలు బాగా రాసామని విద్యార్థులు ఆనందంవ్యక్తం చేస్తున్నారు. ఉన్నత చదువులు చదివేందుకు భవిష్యత్తు ప్రణాళికలు గురించి, చర్చించుకుంటూ ఆనందంగా ఇళ్లకు బయలుదేరారు. హాస్టల్లో చదివే పదో తరగతి విద్యార్థులుకు సెలవులు రావడంతో సొంతూళ్లకు బయలుదేరి వెళ్తున్నారు.

మరిడిమాంబ ఆలయ ప్రథమ వార్షికోత్సవం

ప్రజాశక్తి-దేవరాపల్లి : మండలంలోని మారేపల్లి గ్రామంలో మంగళవారం మరిడిమాంబ అమ్మవారి ఆలయ ప్రథమ వార్షికోత్సవం ఘనంగా జరిగింది. మాజీ ఉప ముఖ్యమంత్రి, వైసిపి అనకాపల్లి జిల్లా అధ్యక్షులు బూడి ముత్యాలనాయుడు గ్రామ ప్రజలతో కలిసి అమ్మవారికి ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం అన్న సమారాధన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు అవుగడ్డ కోటిపల్లినాయుడు, వైసిపి మండల అధ్యక్షులు బూరె బాబురావు, విశ్రాంత ఎంఇఒ అవుగడ్డ అప్పలనాయుడు, వెంకటరాజపురం మాజీ సర్పంచ్ దాసరి రాజు నాయుడు, వైసిపి నాయకులు బండారు రామకృష్ణ, ఈర్లే రాము, ఈర్లే అప్పలనాయుడు, ఈర్లే అప్పారావు, ఈర్లే చిన్నం నాయుడు, కిల్లి దేముడుబాబు, అవుగడ్డ సింహచలంనాయుడు, ప్రజలు పాల్గొన్నారు.

రవికుమార్‌కు ఉత్తమ టిడిపి కార్యకర్త అవార్డు

ప్రజాశక్తి-యలమంచిలి : యలమంచిలి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీకి అందించిన ఉత్తమ సేవలకు గాను యలమంచిలి పార్టీ మీడియా కో-ఆర్డినేటర్ కరణం రవికుమార్‌కు ఉత్తమ కార్యకర్త అవార్డును ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ ప్రదానం చేశారు. అచ్యుతాపురంలో సోమవారం జరిగిన జరిగిన కార్యక్రమంలో ఈ మేరకు అవార్డు, సర్టిఫికేట్‌ను అందించినట్లు రవికుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు·

పంట కాలువలను అభివృద్ధి చేయాలి

ప్రజాశక్తి-కె.కోటపాడు : జాతీయ గ్రామీణ ఉపాధి హామీ ద్వారా పంట కాలువలు అభివృద్ధి చేయడానికి ప్రాధాన్యత కల్పించాలని జిల్లా నీటి యాజమాన్య సంస్థ పీడీ ఆర్.పూర్ణిమ దేవి అన్నారు. మండలంలోని వారాడ పంచాయతీలో పంట కాలువల అభివృద్ధి పనుల ఆమె మంగళవారం ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఉపాధి కూలీలు వంద రోజులు పని దినాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. రోజుకు కనీస వేతనం రూ.307 వచ్చేటట్లు పనిచేయాలని సూచించారు. పని ప్రదేశంలో కూలీలకు మంచినీరు పందిరి లాంటి ఏర్పాట్లు చేయాలని ఏపీవోను ఆదేశించారు. ఎక్కువగా నీటి కుంటలు తవ్వటానికి చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సాంబశివరావు, ఎన్‌ఆర్‌ఈజీఎస్ ఏపీవో ఎస్.అప్పలరాజు, సిబ్బంది కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పంట కాలువ అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న పూర్ణిమదేవి

అప్పారావుకు సేవారత్న అవార్డు అందజేస్తున్న దృశ్యం

కాటపల్లికి అంబేద్కర్ సేవారత్న అవార్డు

ప్రజాశక్తి-దేవరాపల్లి : దేవరాపల్లికి చెందిన దళిత ఉద్యమ నాయకుడు కాటపల్లి అప్పారావు రాష్ట్రస్థాయి అంబేద్కర్ సేవారత్న అవార్డును అందుకున్నారు. రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఉగాది పురస్కారాలు మహోత్సవం ప్రకాశం జిల్లా, టంగుటూరు మండలం, తూర్పు నాయుడుపేటలో నిర్వహించారు. 30 ఏళ్లుగా అంబేద్కర్ ఆశయ సాధన ధ్యేయంగా పనిచేస్తూ ఉద్యమ నేతగా, జర్నలిస్టుగా, ప్రజా గాయకుడిగా సేవలు అందిస్తున్న కాటపల్లి అప్పారావుకు అంబేద్కర్ సేవారత్న పురస్కారాన్ని పార్టీ రాష్ట్ర అధ్యక్షులు దాసరి చెన్నకేశవులు, రాష్ట్ర ఉద్యోగుల సంఘం అధ్యక్షులు తుల్లిబిల్లి అశోక్‌బాబు చేతుల మీదుగా అందించారు. కాటపల్లికి అవార్డు రావడం పట్ల అంబేద్కర్ సంఘాలు, పాత్రికేయులు అభినందనలు తెలిపారు.

ముగిసిన నైపుణ్య సదస్సు

ప్రజాశక్తి-అనకాపల్లి : స్థానిక డైట్ ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం ఐసిటి అకాడమీ, ఐబిఎం సంయుక్తంగా నిర్వహించిన డేటా అనలిటిక్స్ నాలుగు రోజుల శిక్షణ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమం ద్వారా ఇంజనీరింగ్ విద్యార్థులు డేటా అనలిటిక్స్, పిడిక్టివ్ మోడలింగ్, మెషీన్ లెర్నింగ్, డేటా విజువలైజేషన్ వంటి ఆధునిక నైపుణ్యాలపై శిక్షణ పొందారు. తద్వారా ఆధునిక డేటా ఆధారిత ప్రపంచంలో అవసరమైన నైపుణ్యాలతో సిద్ధమవుతున్నట్లు ఐబిఎం ట్రైనర్ ప్రవీణ్ పేర్కొన్నారు. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ దాడి రత్నాకర్, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్.వైకుంఠరావు, కంప్యూటర్ సైన్స్ హెచ్‌ఒడి డాక్టర్ కె సుజాత, విభాగాధిపతులు, అకడమిక్ కోఆర్డినేటర్ ఎ.కృష్ణనాగ్, డీన్ అడ్మిన్ కె.ఈశ్వరరావు, వైస్ ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

సంక్షేమ బోర్డు అమలుకు మే 20న సమ్మె

ప్రజాశక్తి-అనకాపల్లి : రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును నెల రోజుల్లో పునరుద్ధరించాలని, లేకుంటే మే 20న సమ్మె చేస్తున్నట్లు ఏపి భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కోన లక్ష్మణ తెలిపారు. మంగళవారం మండలంలోని మూలపేట గ్రామంలో జరిగిన భవన నిర్మాణ కార్మికుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కార్మికులకు పెండింగ్‌లో ఉన్న 46 వేల క్లైములు నిధులు మంజూరు చేయాలని, 55 సంవత్సరాలు నిండిన ప్రతి కార్మికుడికి రూ.6000 పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సంఘం నాయకులు సిహెచ్ రాజు, మారేడిపూడి సత్యనారాయణ, చిన్న, గణేష్, తోట సత్తిబాబు, గులివిందుల రాము నాయుడు, పల్ల నర్సింగరావు, పాల్గొన్నారు.

నూకాంబిక ఆలయంలో ఆర్ఒ ప్లాంట్

ప్రజాశక్తి-అనకాపల్లి రూరల్ : అనకాపల్లి గవరపాలెం శ్రీనూకాంబికా అమ్మవారి దేవస్థానం ఆవరణలో దివీస్ లేబొరేటరీ సహకారంతో కొత్తగా నిర్మించిన ఆర్వో ప్లాంట్‌ను మంగళవారం దివీస్ ప్లాంట్ జనరల్ మేనేజర్ వైఎస్ కోటేశ్వరరావు, సిఎస్ఆర్‌డి సురేష్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ చైర్మన్ పీలా నాగశ్రీను, ఆలయ ఈవో వెంపల్లి రాంబాబు, ఆలయ ధర్మకర్తలు సూరే సతీష్, దాడి రవికుమార్, పొలిమేర ఆనంద్, మారిశెట్టి శంకర్రావు, కాండ్రేగుల రాజారావు, మజ్జి శ్రీనివాసరావు, కొడుకుల శ్రీకాంత్, వద్దాది మంగ, కోనేటి సూర్యలక్ష్మి, ఎర్రవరపు లక్ష్మి, కూటమి నాయకులు పాల్గొన్నారు.

ఆర్ఒ ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న దృశ్యం

క్వారీ డ్రిల్లింగ్ కార్మికుల సమ్మె ప్రారంభం

ప్రజాశక్తి-అనకాపల్లి : అనకాపల్లి మండలంలోని క్వారీ కార్మికుల కూలి రేట్లు, జీతభత్యాలు పెంచాలని, 11వ వేతన ఒప్పందానికి తక్షణమే చర్చలకు రావాలని డిమాండ్ చేస్తూ క్వారీ డ్రిల్లింగ్, బ్లాస్టింగ్ కార్మికుల సమ్మె మంగళవారం ప్రారంభమైంది. బొలువాడ గ్రామంలోని, దర్జీ నగర్ కాలనీలో ఏర్పాటు చేసిన సమ్మె శిబిరాన్ని అనకాపల్లి జిల్లా క్వారీ క్రషర్స్ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి కోన మోహన్‌రావు ప్రారంభించారు. బవులవాడ, ఊడేరు, మార్టూరు, మాకవరం, మామిడిపాలెం గ్రామాల కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోన మోహన్ రావు మాట్లాడుతూ డ్రిల్లింగ్ కార్మికుల ప్రధాన డిమాండ్స్ తక్షణమే యజమాన్యాలు అంగీకరించాలన్నారు. క్వారీల్లో డ్రిల్లింగ్ చేసే కార్మికులకు ఒక అడుగు డ్రిల్లింగ్‌కు గతం నుండి చెల్లిస్తున్న రేటు రూ.7కు అదనం రూ.4 పెంచాలని, కంప్రెషర్ యజమానులకు గతం నుండి చెల్లిస్తున్న రూ.28-30పై రూ.10 అదనంగా పెంచాలని, క్వారీ, స్టోన్ క్రషర్లలో ప్రమాదం జరిగి కార్మికుడు మరణిస్తే ఆ కుటుంబానికి యాజమాన్యం నష్టపరిహారంగా రూ.25 లక్షలు, అంత్యక్రియలు ఖర్చులకు రూ.2 లక్షల చెల్లించాలని, అంగవైకల్యం చెందితే నష్టపరిహారం చెల్లించాలని, హాస్పిటల్ ఖర్చులు పూర్తిగా యాజమాన్యమే భరించాలని, కార్మికుడికి పూర్తిగా నయమయ్యేవరకు కుటుంబ పోషణకు వారానికి రూ.3 వేలు భత్యం ఇవ్వాలని, ఇతర డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో సంఘం నాయకులు సేనాపతి అప్పలనాయుడు, చింతల రమేష్, సేనాపతి సూరిబాబు, ముమ్మిన శ్రీను, ఏ అప్పలనాయుడు, జొమ్మల రమణ, కోరుకొండ నాయుడు పాల్గొన్నారు.

శిబిరంలో నిరసన తెలుపుతున్న క్వారీ డ్రిల్లింగ్ కార్మికులు

నేటి నుండి ఉచిత పాలిసెట్ కోచింగ్

ప్రజాశక్తి-అనకాపల్లి : పౌర్ణమి సేవా సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 2 నుండి 28వ తేదీ వరకు ఉచితంగా పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్షకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ కేవీవి నారాయణరావు తెలిపారు. సంస్థ కార్యాలయంలో మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తమ సంస్థ ఆధ్వర్యంలో గత 16 సంవత్సరాలుగా ఉచిత పాలిటెక్నిక్ శిక్షణ ఇస్తున్నట్టు పేర్కొన్నారు. అనకాపల్లి ఆర్టీసీ కాంప్లెక్స్‌కు అతి చేరువలో ఉన్న కళ్యాణి నర్సింగ్ హోమ్ మేడపైన 12 మంది నిష్ణాతులైన ఉపాధ్యాయులతో శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. పదో తరగతి పరీక్షలు రాసిన విద్యార్థిని విద్యార్థులు ఈ శిక్షణకు అర్హులని, అర్హత ఉన్నవాళ్లంతా ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. తమ సంస్థ ద్వారా ప్రతి సంవత్సరం 300 మందికి ఉచిత శిక్షణ ఇస్తున్నట్టు, శిక్షణ పూర్తయిన వారు 60 శాతం మంది వివిధ సంస్థల్లో ఉపాధి పొందుతున్నట్టు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పౌర్ణమి సేవా సంస్థ అధ్యక్షులు బుద్ధ సోమేశ్వరరావు, కార్యదర్శి బొడ్డేడ కాశి, కోశాధికారి మొల్లి నాగేశ్వరరావు, మాజీ అధ్యక్షులు ఆది కోటి తదితరులు పాల్గొన్నారు.

జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

ప్రజాశక్తి-అనకాపల్లి : డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134 జయంతి సందర్భంగా తుమ్మపాల ఇందిరా నగర్ మా సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వివి రమణ సుగర్ ఫ్యాక్టరీ గ్రౌండ్లో మంగళవారం జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ఏర్పాటు చేశారు. ఈ టోర్నమెంట్‌ను ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ సబ్బవరపు గణేష్, గ్రామ సర్పంచ్ తట్ట పెంటయ్య నాయుడు రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా టోర్నమెంటుకు 54 టీములు వచ్చాయని తెలిపారు. ప్రథమ బహుమతి రూ.30 వేలు, ద్వితీయ బహుమతి రూ.20 వేలు, తృతీయ బహుమతి రూ.15 వేలతో పాటు బెస్ట్ ప్రైజులు కూడా ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసిలు పంచదారల కన్నారావు, వద్దాది భారతీ అశోక్, మాజీ సర్పంచ్ కర్రి బాబి, ఆడారి గోవిందరావు, ఆర్గనైజింగ్ కమిటీ నాయకులు దిమ్మల అర్జునరావు, కొత్తపల్లి చిరంజీవి, బోను బాబు, లంక విజయ్, దిమ్మల కిరీట్, కణితి నాగేశ్వరరావు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

పేద విద్యార్థులకు ఆర్థిక చేయూత అందించాలి

ప్రజాశక్తి-అనకాపల్లి : తూర్పు కాపు, కాపు, తెలగా, బలిజ కులాల్లో ఆర్థికంగా వెనుకబడ్డ విద్యార్థులను ఆర్థికంగా ఆదుకోనేందుకు కృషి చేయాలని తూర్పు కాపు టీచర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అనకాపల్లి శాఖ అధ్యక్షులు గండెం శ్రీరామ్మూర్తి అన్నారు. రాష్ట్ర ప్రైవేటు డిగ్రీ కళాశాలల అసోసియేషన్ అధ్యక్షులు జెర్రిపోతుల రమణాజీ, దేవుని గుమ్మం శ్రీసీతారామ దేవస్థాన సంఘ అధ్యక్ష కార్యదర్శులు శ్రీరామదాసు గోవింద, బొలిశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆర్థికంగా వెనుకబడి చదువుకోలేకపోతున్న విద్యార్థులకు దాతల సహకారం అందించాలన్నారు. అనంతరం ఉత్తమ ఉపాధ్యాయులను సత్కరించారు. కార్యక్రమంలో మోటూరు నాగేశ్వరరావు, కరణం రామస్వామి నాయుడు, బలిరెడ్డి శ్రీనివాసరావు, గుర్రం శివరామకృష్ణ, ఏవీ రామచంద్రరావు పాల్గొన్నారు.

4న బిసి రుణాలకు ఇంటర్వ్యూలు

ప్రజాశక్తి-కె.కోటపాడు : బీసీ నిరుద్యోగ యువతీ యువకులకు సబ్సిడీతో కూడిన రుణాలకు మంజూరుకు ఈ నెల 4న స్థానిక మండల పరిషత్తు కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీవో సాంబశివరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 4న శుక్రవారం ఉదయం కె.కోటపాడు, గోవాడ ఎస్‌బిఐ బ్రాంచ్ పరిధిలో ఉన్న వారికి, మధ్యాహ్నం నుండి చౌడువాడ, కె కోటపాడు, ఆనందపురం గ్రామీణ వికాస్ బ్యాంక్, లంకవానిపాలెం ఇండియన్ బ్యాంక్ పరిధిలోని వారికి ఇంటర్వ్యూలు నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. గతంలో రుణాలు కోసం దరఖాస్తులు చేసుకున్న వారు ఈ ఇంటర్వ్యూలకు హాజరుకావాలని కోరారు.

సబ్బవరంలో 3న...

ప్రజాశక్తి-సబ్బవరం : మండలంలోని బీసీ, ఇతర కార్పొరేషన్లకు సంబంధించి 2024-25 సంవత్సరానికి రుణాలకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఈనెల 3న స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు స్థానిక ఎంపీడీవో పి.పద్మజ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 3తేదీ ఉదయం 11 గంటలకు అమృతపురం, అంతకాపల్లి, ఆరిపాక, అసకపల్లి, అయ్యన్నపాలెం, బంగారమ్మ పాలెం, బాట జంగాలపాలెం, బోదువలస, ఎల్లుప్పి, గాలి భీమవరం, గొల్లలపాలెం, గొట్టివాడ గ్రామాలకు చెందిన అభ్యర్థులకు, అదేరోజు మధ్యాహ్నం 2 గంటలకు ఇరువాడ, మొగలిపురం, మల్లు నాయుడుపాలెం, నారపాడు, నల్ల రేగులపాలెం, పైడివాడ అగ్రహారం, రాయపూర అగ్రహారం గ్రామాలకు చెందిన అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించబడతాయని పేర్కొన్నారు. అభ్యర్థులు ఆన్లైన్లో తాము సమర్పించిన ధ్రువపత్రాలు, డౌన్లోడ్ చేసుకున్న దరఖాస్తును తప్పనిసరిగా తీసుకురావాలని కోరారు.

ఎన్‌టిఆర్ భరోసాతో మేలు

పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు

పింఛను అందిస్తున్న విశాఖ జిల్లా కలెక్టర్

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్/ఎంవిపి.కాలనీ

వృద్ధులు, వితంతువులు, వికలాంగులు గౌరవప్రదమైన జీవితం పొందేందుకు ఎన్‌టిఆర్ భరోసా పింఛన్ పథకం ఎంతగానో తోడ్పడుతుందని విశాఖ జిల్లా ప్రత్యేక అధికారి కాటమనేని భాస్కర్, జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. మంగళవారం వారిరువురూ జివిఎంసి నాలుగో జోన్ 28వ వార్డు పరిధిలోని జెఎస్ఎం కాలనీలో ఎన్‌టిఆర్ భరోసా పెన్షన్ పథకాన్ని వృద్ధులు, వితంతువులు, వికలాంగులకు అందించారు. పెన్షన్‌దారులైన పి.శరణ్య, రాజు, అప్పారావు, గంగమ్మ, నారాయణమ్మలతో మాట్లాడారు. అర్హులైన చాలామందికి పింఛన్లు రాలేదని స్థానికులు వారికి వినతిపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో జివిఎంసి ప్రాజెక్ట్ డైరెక్టర్ (యుసిడి) పి.ఎం.సత్యవేణి, జోనల్ కమిషనర్ మల్లయ్య నాయుడు, ఎపిడి పద్మావతి, ఎ.ఎం.హెచ్.రాజు, శానిటరీ సూపర్‌వైజర్ కిషోర్ పాల్గొన్నారు.

కొమ్మాది : జివిఎంసి 5వ వార్డు పరిధి శివశక్తినగర్‌లో స్థానిక కార్పొరేటర్ మొల్లి హేమలతతో కలిసి భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు నేరుగా లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పింఛన్లు పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో మొల్లి లక్ష్మణరావు, నాగోతి సత్యనారాయణ, బోయి వెంకటరమణ, జోనల్ కమిషనర్ కనకమహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పెందుర్తి : జివిఎంసి 95వ వార్డు పరిధి పాపయ్యరాజుపాలెంలో లబ్ధిదారులకు పెన్షన్లను పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు అందజేశారు. జోన్ 8 కమిషనర్ హైమావతితో కలిసి ఇంటింటికీ వెళ్లి పంపిణీచేశారు. కార్యక్రమంలో కంచిపాటి మధు, దాట్ల మధు, సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

పింఛన్లు పంపిణీ చేసిన కలెక్టర్

పరవాడ : మండలంలోని వాడ చీపురుపల్లి గ్రామంలో మంగళవారం అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను పంపిణీ చేశారు. అనంతరం దుకాణాదారుల వెండర్స్‌కు డస్ట్ బిన్‌లు అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మాసవరపు అప్పలనాయుడు, సర్పంచ్ శివలంక లక్ష్మి, తహశీల్దారు అంబేద్కర్, ఎంపీడీవో ధర్మారావు, నాయకులు పంచకర్ల ప్రసాద్, మోటూరు సన్యాసినాయుడు, లాలం ఈశ్వరరావు, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

నూతన పింఛన్లు పంపిణీ

అనకాపల్లి : మండలంలోని తుమ్మపాల గ్రామంలో మూడు సచివాలయాల పరిధిలో నూతనంగా మంజూరైన డయాలసిస్, వితంతు పింఛన్లను మంగళవారం అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కర్రి బాబి, దొడ్డి సత్య అప్పారావు, ఆడారి గోవిందరావు, నడిపల్లి బోసుబాబు, పంచాయతీ కార్యదర్శి ఈశ్వరరావు, వియ్యపు చంటి, సూరంపూడి రఘురామయ్య, భాను తదితరులు పాల్గొన్నారు.

తుమ్మపాలలో నూతన పింఛన్లు అందిస్తున్న నాయకులు

ప్రజాశక్తి 7
బుధవారం 2 ఏప్రిల్ 2025

అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా పాలన

అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న హోంమంత్రి అనిత

● రాష్ట్ర హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత

ప్రజాశక్తి -నక్కపల్లి : అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తుందని రాష్ట్ర హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత అన్నారు. మంగళవారం పాయకరావుపేట శీలానగర్‌లో రూ.20 లక్షలు, పీర్ల పంజా వీధిలో రూ.6 లక్షలు,దేవినగర్ రూ.30 లక్షల ఉపాధి హామీ నిధులతో నిర్మించిన సీసీ రోడ్లను ప్రారంభించారు. అరట్లకోట గ్రామాల్లో నిర్మాణం చేపట్టిన సిసి రోడ్లు, డ్రైన్లు ప్రారంభించారు. అరట్లకోట గ్రామంలో పాయకరావుపేట శ్రీప్రకాష్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో నిర్మించిన వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించారు. గ్రామంలో అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలకు పూలమాలలు వేసి,నివాళులు అర్పించారు.అరట్లకోట గ్రామంలో పింఛన్ల పంపిణీలో పాల్గొని, లబ్ధిదారులకు పింఛన్ నగదు అందజేశారు. పాయకరావుపేట బృందావనం కాలనీలో అంగన్ వాడీ కేంద్రాన్ని సందర్శించి, చిన్నారులతో ముచ్చటించారు.అంగన్ వాడీ సిబ్బంది యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా హోం మంత్రి అనిత మాట్లాడుతూ ఐదేళ్ల వైసిపి పాలనలో అభివృద్ధి పూర్తిగా మూలకు చేరిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కొద్దిరోజుల్లోనే ప్రతి నియోజకవర్గంలోనూ కోట్లాది రూపాయలతో రోడ్లు, డ్రైనేజీలు నిర్మిస్తున్నామన్నారు పాయకరావుపేట నియోజకవర్గంలో నిరుద్యోగులకు 20 వేల ఉద్యోగాలు కల్పించాలని లక్ష్యం పెట్టుకున్నామని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సహకారంతో 50 వేల ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నామన్నారు. ఈ ప్రాంతంలో బల్క్ డ్రగ్ ఇతర పరిశ్రమలు రానున్నాయని వెల్లడించారు. కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

తాగునీటి పైపులైన్ ఏర్పాటుపై సమీక్ష

నక్కపల్లి : పాయకరావుపేట, యస్ రాయవరం, నక్కపల్లి, మండలాల్లో 140 గ్రామాలకు తాగునీటిని అందించు సమగ్ర రక్షిత మంచినీటి సరఫరా పథకం తాగునీటి పైపులైన్ల ఏర్పాటుపై అధికారులతో హోంశాఖ మంత్రి అనిత సమీక్షించారు. మంగళవారం మండలంలోని సారిపల్లిపాలెం మంత్రి క్యాంప్ కార్యాలయంలో కలెక్టర్ విజయకృష్ణన్, అనకాపల్లి జిల్లా ప్రత్యేక అధికారి గిరీష్‌లతో కలిసి, స్థానిక అధికారులు, నేషనల్ హైవే అధికారులతో సమీక్షించారు. మ్యాప్‌ల సాయంతో పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి అనిత మాట్లాడుతూ, నీటి పథకం పైపులైన్ ఏర్పాటుకు నేషనల్ హైవే అధికారులు అనుమతించిన నేపథ్యంలో ఎటువంటి ఆటంకం కలగకుండా చూడాలని, పనులు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో ఆర్‌డబ్ల్యుఎస్ ఇఇ రామస్వామి, ఆర్‌డిఒ రమణ, జాతీయ రహదారి పీడీ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

వీర జవానుకు ఘన స్వాగతం

ఈశ్వరప్రసాద్‌ను ఊరేగింపుగా తీసుకెళుతున్న స్థానికులు

ప్రజాశక్తి- మాడుగుల : 24 ఏళ్లపాటు దేశ సరిహద్దుల్లో రక్షణ దళంలో పనిచేసి, విజయవంతంగా కెరీర్‌ను పూర్తిచేసి ఉద్యోగవిరమణ చేసిన అనంతరం స్వగ్రామం చేరుకున్న జవాన్ ఈశ్వర ప్రసాదుకు ఆయన కుటుంబీకులు, గ్రామస్తులు, జాతీయ జెండాలు చేతబట్టి, వీర తిలకం దిద్ది ఘనంగా స్వాగతించారు. మాడుగుల నుండి స్వగ్రామానికి ఊరేగింపుగా తీసుకువెళ్లారు. చీడికాడ మండలం కొత్త లింగ భూపాలపట్నం గ్రామానికి చెందిన వబ్బలరెడ్డి రాము నాయుడు, రమణమ్మ దంపతుల కుమారుడు ఈశ్వర ప్రసాద్ తన 19వ ఏట ఆర్మీలో చేరి వివిధ ప్రదేశాలలో 24 ఏళ్లపాటు నిర్విరామంగా సేవలందించారు. మంగళవారం పంజాబ్ రాష్ట్రంలోని 'బటెండ'జిల్లాలో ఉద్యోగ విరమణ చేసిన ఆయనకు కుటుంబీకులు, గ్రామస్తులు మేళతాళాలు, బాణాసంచా ఘన స్వాగతం పలికి ఊరేగింపుగా తీసుకు వెళ్లారు. అధిక సంఖ్యలో మహిళలు, పిల్లలు పాల్గొన్నారు.

పెన్షన్‌కు నోచుకోని వితంతువులకు ఆసరా

● గౌరవవేతనాన్ని ప్రతినెలా సాయంగా అందజేస్తున్న వైస్ ఎంపిపి, సర్పంచ్

వితంతువులకు సాయం అందజేస్తున్న వైస్ ఎంపిపి, సర్పంచ్

ప్రజాశక్తి -చీడికాడ : భర్త చనిపోయిన నెలరోజుల్లోనే వితంతువులకు పింఛను మంజూరు చేస్తామని ప్రభుత్వం , అధికారులు ప్రకటించినా, తమ గ్రామంలో భర్తలను కోల్పోయి ఏడాది దాటినా పలువురికి నేటికీ పింఛన్లు మంజూరు కాలేదని మండలంలోని వరహాపురానికి చెందిన వైస్ ఎంపిపి ధర్మిరెడ్డి స్వాతి, సర్పంచ్ గొల్లవిల్లి చిన్నమ్మలు అన్నారు. పింఛన్ల కోసం దరఖాస్తు చేసుకుని ఏడాదిగా ఎదురుచూస్తున్నా ఎటువంటి స్పందన లేకపోవడంతో భర్తలు కోల్పోయి ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న వారికి కాసింత ఆర్థిక ఆసరాగా ఉండాలనే లక్ష్యంతో తమకు వచ్చే గౌరవ వేతనాన్ని ఒక్కొక్కరికీ నెలకు రూ.వెయ్యి చొప్పున సాయంగా ఏడుగురికి అందజేశారు.ప్రభుత్వం వెంటనే స్పందించి వారికి పింఛన్లు మంజూరు చేయాలని, అంతవరకు తమకు వచ్చే గౌరవ వేతనాన్ని వారికి అందజేస్తామని ప్రకటించారు. ఈ సందర్భంగా సచివాలయం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ, వరహాపురంలోని వితంతువులకు పింఛన్లు మంజూరు చేయాలని వారు వ్యక్తిగతంగా దరఖాస్తు చేసుకోవడం తోపాటు సచివాలయ సిబ్బందికి, అధికారుల దృష్టికి తాము నేరుగా తీసుకెళ్లినా ఎటువంటి స్పందన లేదన్నారు. మూడు నెలల క్రితం మండల పరిషత్ కార్యాలయంలో స్పందనలోనూ దరఖాస్తులు అందజేశామన్నారు. అయితే నెలలు గడుస్తున్నా ఎటువంటి స్పందన, చర్యలు లేకపోవడంతో తమకు వచ్చే గౌరవ వేతనంలో మంగళవారం గ్రామంలోని భర్తలను కోల్పోయిన మిస్కా శ్యామల, శెట్టి నాగరాజు, ధర్మిశెట్టి రమణమ్మ, బలిజి దేముళ్లమ్మ, యలమంచిలి అప్పలకొండ, మిస్కా దేముడమ్మ, బాలిబోయిన చిన్నమ్ములకు నెలకు ఒక్కొక్కరికి రూ. వెయ్యి చొప్పున అందజేశారు. ప్రభుత్వం ముందుకొచ్చేవరకు తమ పదవీకాలం ఉన్నంత వరకు ఇలాగే ఆదుకుంటామన్నారు.కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షులు గొల్లవిల్లి రాజుబాబు, ధర్మిశెట్టి కొండబాబు, స్కూల్ కమిటీ చైర్మన్ మిస్కా అప్పారావు, మాజీ ఎంపిటిసి అప్పలనాయుడు, మాజీ చైర్మన్ అచ్చిబాబు, యలమంచిలి అప్పలనాయుడు పాల్గొన్నారు

పాడి రైతు సంఘాలకు
తక్కువ వడ్డీకే రుణాలు

మాట్లాడుతున్న వెటర్నరీ ఎడి డాక్టర్ నరేష్

ప్రజాశక్తి -కోటవురట్ల : పాడిరైతులు సంఘాలు ఏర్పడి, బ్యాంకర్ల నుండి తక్కువ వడ్డీకి ఇచ్చే రుణాలు సద్వినియోగం చేసుకుని ఆర్థికస్వావలంభన సాధించాలని పశు సంవర్థక శాఖ సహాయ సంచాలకులు డాక్టర్ నరేష్ అన్నారు, మంగళవారం మండలపరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో పాడి రైతులతో సమావేశంలో మాట్లాడుతూ పాడి రైతులు ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. తక్కువ వడ్డీకి రుణాలు పొంది పశుదానా సొంతంగా తయారు చేసుకోవాలని సూచించారు, పాడిపశువులు సకాలంలో చూడి కట్టేవిధంగా పశువైద్యసిబ్బందిసేవలను వినియోగించుకోవాలని, పశువులకు బీమా చేయించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపిటిసి సూర్యారావు, కొడవటిపూడి సర్పంచ్ అప్పారావు, పలు గ్రామాల రైతులు పాల్గొన్నారు.

చలివేంద్రం ఏర్పాటు

చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న సర్పంచ్, కార్యదర్శి

ప్రజాశక్తి - చీడికాడ : మండలంలోని జి కొత్తపల్లి గ్రామంలో అనకాపల్లి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గ్రామంలో ఆర్‌అండ్‌బి రహదారి వద్ద మంగళవారం గ్రామ సర్పంచ్ సూరినాయుడు ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు పంచాయతీ కార్యదర్శి గోపి తెలిపారు ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి గోపి మాట్లాడుతూ గ్రామ ప్రజలతోపాటు రహదారిపై ప్రయాణించే పాదచారులు వాహనదారులు చలివేంద్రాన్ని వినియోగించు కోవాలని సూచించారు.మున్ముందు ఈ చలివేంద్రంలో మజ్జిగ పంపిణీకి ఏర్పాట్లు చేస్తామని సర్పంచ్‌తోపాటు పంచాయతీ కార్యదర్శి వెల్లడించారు. కార్యక్రమంలో గ్రామ యువత శ్రీను ఇతరులు పాల్గొన్నారు

గ్రామాల సమగ్రాభివృద్ధే లక్ష్యం

వాడపాడులో గోకులం షెడ్లు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బండారు

పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే బండారు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు

ప్రజాశక్తి- మాడుగుల : ప్రతి గ్రామాన్ని సమగ్రాభివృద్ధి చేయడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి అన్నారు. మంగళవారం మాడుగుల పట్టణంతో పాటు మండలంలో వాడపాడు, ఎం.కృష్ణాపురం, కింతలి,సత్యవరం, డి.గొటివాడ గ్రామాల్లో పలు అభివృద్ధి పనులు ప్రారంభించారు. ముందుగా ఆయా గ్రామాల్లోని ఎన్‌టిఆర్, "అంబేద్కర్ విగ్రహాలకు విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. వాడపాడు గ్రామంలో రూ.1.85లక్షలతో గోకులం షెడ్డును ప్రారంభించారు. ఎం.కృష్ణాపురం రూ.32 లక్షలతో సిసి రోడ్లు, డ్రైనేజీ ప్రారంభోత్సవం చేశారు. గ్రామంలో సచివాలయ భవనం ఏర్పాటు చేయాలని కోరగా, ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. కింతలి గ్రామంలో రూ 34 లక్షలతో సిసి రోడ్లు,డ్రైనేజీ వాటర్ ట్యాంకు ప్రారంభించారు. అసంపూర్తిగా ఉన్న సచివాలయ భవనానికి రూ.10 లక్షల నిధులు మంజూరు చేశారు. విద్యుత్ ఉపకేంద్రం పనులు త్వరలో పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. సత్యవరం రూ 54 లక్షలతో సిసి రోడ్లు, వాటర్ ట్యాంకును ప్రారంభించారు. సత్యవరం గ్రామంలో జలజీవన్ మిషన్ ద్వారా కుళాయిలు ఏర్పాటు చేసిన నీరు సరిపోవడం లేదని కొత్త బోరు మంజూరు చేయాలని, అలాగే సత్యవరం మాడుగుల మీదగా అనకాపల్లి బస్సు సౌకర్యం కల్పించాలని, సత్యవరం మీదగా ఎల్ గౌరవరం గ్రామానికి బిటి రోడ్డుకు నిధులు మంజూరు చేయాలని, డ్రైనేజీలకు నిధులు మంజూరు చేయాలని గ్రామ పెద్దలు కోరారు. డి.కొట్టువాడ గ్రామంలో పంచాయతీ కార్యాలయాన్ని ప్రారంభించారు. మాడుగుల గ్రామంలో సీసీ రోడ్లకు శంకుస్థాపన, వాటర్ ట్యాంక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో సమావేశాల్లో ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చేందుకు సిద్ధంగా ఉందని వచ్చే నెలలో తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ పథకాలు అమలు చేయనున్నామని తెలిపారు. ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు 50 శాతం రాయితీపై కార్పొరేషన్ రుణాలు మంజూరు చేస్తామని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని ప్రజలను కోరారు. ఐదుగురు వితంతువులకు కొత్తగా మంజూరైన పెన్షన్ అందజేశారు. కార్యక్రమంలో ఎంపిపి తాళ్లపురెడ్డి వెంకటరాజారామ్, మాజీ ఎంపిపి పుప్పాల అప్పలరాజు, మండల టిడిపి జనసేన అధ్యక్ష, కార్యదర్శులు అద్దేపల్లి జగ్గారావు,ఉండూరు దేవుడు, గఎెడ్డి శివాజీ, దాసరి అచ్యుతరావు, ఆయా గ్రామాల సర్పంచులు వడ్డాది చారిమతిదేవి, మైచర్ల భవాని, జెర్రిపోతుల నాగమణి, గోకాడ అప్పలస్వామి, ఎంపిటిసి మైచర్ల సన్యాసిరావు, మండల అధికారులు,కూటమి నాయకులు పాల్గొన్నారు.

'ఉపాధి' ప్రగతిలో అల్లూరి జిల్లా ముందంజ

పలు అంశాలలో రాష్ట్రంలో మొదటి స్థానం

ప్రజాశక్తి -పాడేరు : 2024-25 ఆర్థిక సంవత్సరంలో ఉపాధి హామీ పథకం ద్వారా అభివృద్ధి, ఉపాధి కల్పన, ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల అమలులో అద్భుత విజయాలను సాధించి, నిర్దేశించిన లక్ష్యాలను అధిగమిస్తూ, అనేక రంగాల్లో అల్లూరి జిల్లా రాష్ట్ర స్థాయిలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించిందని జిల్లా కలెక్టర్ ఎ.ఎస్ దినేష్‌కుమార్ తెలిపారు.

ఉపాధి కల్పనలో అగ్రగామిగా

అత్యధికంగా 69,062 కుటుంబాలకు 100 రోజుల ఉపాధి కల్పన, ప్రతి కూలీకి సగటు 74.85 రోజుల పని, 10939 ఎకరాలలో హార్టికల్చర్ సాగుతో రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలిచింది. నిర్దేశించిన148 లక్షల పనిదినాల లక్ష్యాన్ని అధిగమించి, 161 లక్షల పనిదినాలను కల్పనతో రాష్ట్రంలోనే అల్లూరి జిల్లా మూడవ స్థానంలో నిలిచిందన్నారు. కూలీలకు సగటున రోజువారీ వేతనంగా రూ.263.19 చెల్లించి, రాష్ట్రంలో 8వ స్థానం సాధించిందన్నారు. .

ప్రభుత్వ ప్రాధాన్యతా పనులలో పురోగతి...

2451పంట సంజీవిని పనులు, 13609 ఇంకుడు గుంతలను నిర్మాణంతో రాష్ట్రంలో మొదటి స్థానాన్ని సాధించింది. 'పల్లె పండుగ' కార్యక్రమంలో భాగంగా 55 పశువుల షెడ్ల నిర్మాణం, రూ. 250 కోట్ల వ్యయంతో సీసీ రోడ్లు, బీటీ రోడ్లు,డబ్ల్యూబిఎం రోడ్లను నిర్మించామని కలెక్టర్ దినేష్‌కుమార్ వెల్లడించారు.

ప్రవీణ్ మృతిపై లోతైన విచారణ

హోం మంత్రితో మాట్లాడుతున్న పాస్టర్ల యూనియన్ నేతలు

ప్రజాశక్తి- నక్కపల్లి : పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతిపై పోలీసులు లోతైన విచారణ చేస్తున్నారని హోం మంత్రి వంగలపూడి అనిత అన్నారు. మంగళవారం నక్కపల్లిలోని క్యాంప్ కార్యాలయంలో హోంమంత్రి అనితను పాస్టర్ల యూనియన్ రాష్ట్ర నాయకులు కలిసి, విన్నవించారు. ఈ సందర్భంగా హోంమంత్రి అనితతో పలు అంశాలపై చర్చించారు. ప్రవీణ్ మృతికి సంబంధించి సిసి కెమెరాల ఫుటేజీ పరిశీలిస్తున్నామని, ఒకటిరెండు రోజుల్లో పూర్తిస్థాయి రిపోర్ట్ వస్తుందన్నారు. ప్రతిరోజూ సిఎం చంద్రబాబు ఈ కేసుపైనే ఆరా తీస్తున్నారన్నారు. కొంతమంది కావాలనే ఈ కేసును రాజకీయం చేస్తున్నారని, విద్వేషాలు రెచ్చగొట్టేలా సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారని, వాటన్నింటినీ పోలీసులు నిశితంగా గమనిస్తున్నారన్నారు.

నవోదయలో ప్రవేశానికి కౌశిక్ ఎంపిక

కౌశిక్‌ను అభినందిస్తున్న ఎంఇఒలు, హెచ్‌ఎం

ప్రజాశక్తి -కోటవురట్ల : మండలంలో సుంకపూర్ గ్రామానికి చెందిన ఐదవ తరగతి విద్యార్థి కౌశిక్ అనే విద్యార్థి జవహర్ నవోదయ ప్రవేశ పరీక్షలో ప్రతిభ చూపి, ఆరో తరగతిలో ప్రవేశానికి ఎంపికయ్యాడరి ఎంఇఒలు రామారావు, సంకుపూరు పాఠశాల హెచ్ఎం విశ్వేశ్వరరావు తెలిపారు. నవోదయలో ప్రవేశానికి ఎంపికైన విద్యార్థిని అభినందించారు, కార్యక్రమంలో పిఆర్‌టియు మండల అధ్యక్షుడు అబ్బుల్లా, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పునరావాస భూముల పరిశీలన

సేకరించిన భూములను పరిశీలిస్తున్న కలెక్టర్

ప్రజాశక్తి -నక్కపల్లి : కారిడార్ నిర్వాసితులకు పునరావాసం కల్పించేందుకు సేకరించిన భూముల్లో లే అవుట్‌ను సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ అధికారులకు సూచించారు. మంగళవారం వైజాగ్,చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్‌లో నిర్వాసితులకు పునరావాసం కోసం మండలంలోని పెద బోదిగలం వద్ద 150 ఎకరాల వరకు ప్రభుత్వ, జిరాయితీ భూములను అధికారులు సేకరించారు. మంగళవారం ఆయా భూములను పరిశీలించిన జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్, వాటివివరాలను అడిగి తెలుసుకున్నారు. సేకరించిన ప్రభుత్వ, జిరాయితీ భూముల మ్యాపును పరిశీలించారు. సేకరించిన భూములకు సంబంధించి 40 ఎకరాల వరకు రైతులకు పరిహారం చెల్లించామని కలెక్టర్‌కు అధికారులు వివరించారు. మిగతా భూములకుకూడా త్వరలోనే పరిహారం చెల్లించి, త్వరితగతిన పునరావాసం ప్రాంతాన్ని సిద్ధం చేయాలని అధికారులు ఆదేశించారు.కార్యక్రమంలో నర్సీపట్నం ఆర్‌డిఒ వివి రమణ, తహశీల్దార్ నరసింహామూర్తి, సర్పంచ్ షేక్ మున్నీషా బేగం, పలువురు అధికారులు పాల్గొన్నారు.

వేర్వేరుచోట్ల రోడ్డు ప్రమాదాలు

- నక్కపల్లిలో రెండు బైక్‌లను ఢీకొట్టిన కారు
- ఇద్దరు దుర్మరణం : మరొకరికి తీవ్రగాయాలు
- గాజువాకలో స్కూల్ ఆటోను ఢీకొట్టిన బస్సు
- ఐదుగురు విద్యార్థులకు గాయాలు

చక్ర రావు మృతదేహం వద్ద రోదిస్తున్న కుటుంబ సభ్యులు

మృతుడు చక్ర రావు (ఫైల్)

శివ మృతదేహం

గాయపడ్డ వెంకటరమణ

ప్రజాశక్తి -నక్కపల్లి :నక్కపల్లి జాతీయ రహదారిపై మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు దుర్మరణం పాలయ్యారు, మరో వ్యక్తికి తీవ్రగాయాలు కాగా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. పాయకరావుపేట మండలం సత్యవరం గ్రామానికి చెందిన కీర్తి చక్రరావు, గోళ్ల శివ కలిసి ఒక బైకు పైన, కీర్తి వెంకటరమణ మరోబైక్‌పై నక్కపల్లి మండలం, రేబాక గ్రామంలో అమ్మవారి ఆలయం వద్ద ఫంక్షన్‌కు వెళుతున్నారు. గొడిచెర్ల దాటిన తర్వాత కాకినాడ నుండి వైజాగ్ వెళ్తున్న కారు వీరి బైక్‌లను వెనుక నుంచి బలంగా ఢీకొంది. ఈ ప్రమాదంలో కీర్తి చక్రరావు అక్కడికక్కడే మృతి చెందాడు. ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ గోళ్ళ శివ ను తుని ఏరియా ఆసుపత్రికి తరలించగా అక్కడ మతి చెందాడు. మరో బైక్ పై ఉన్న కీర్తి వెంకటరమణ గాయపడడంతో నక్కపల్లి 50 పడకల ఆసుపత్రికి తరలించారు. అక్కడ ప్రథమ చికిత్స అందించి, మెరుగైన వైద్యం కోసం తుని ఆసుపత్రికి తరలించారు.

ఆటోను ఢీకొట్టిన బస్సు : విద్యార్థులకు గాయాలు

గాజువాక : గాజువాక ప్రధాన రహదారిలో మంగళవారం స్కూల్ ఆటోను బస్సు ఢీకొనడంతో పలువురు విద్యార్థులకు గాయాలయ్యాయి. మింది గ్రామం నుంచి ఎవిఎన్.స్కూలు, శ్రీ చైతన్య స్కూలుకు చెందిన విద్యార్థులను ఆటోడ్రైవర్ తీసుకెళ్తున్నారు. పాత గాజువాక జాతీయ రహదారిలో సన్‌రైజ్ హాస్పిటల్ ఎదురుగా వచ్చేసరికి వెనుక నుంచి వచ్చిన బస్సు ఆటోను ఢీకొట్టింది. దీంతో ఆటోలో ప్రయాణిస్తున్న విద్యార్థులకు స్వల్ప గాయాల య్యాయి. సిహెచ్.నివాస, సిహెచ్.భార్గవ్, సిహెచ్. భువనదీప్, కె.సాహితీ, అభిరామ్‌కు గాయాలయ్యాయి. ఆటో ఉన్న మౌనికకు ఎలాంటి గాయమూ కాలేదు. గాయాలపాలైన విద్యార్థులను వెంటనే అక్కడే ఉన్న సన్‌రైజ్ హాస్పిటల్‌కు తరలించారు. హాస్పిటల్ ఎమ్‌డి డాక్టర్ తిరుపతి ఆధ్వర్యాన సిబ్బంది వెంటనే వైద్యం అందించారు. స్వల్పగాయాలు కావడంతో అందరినీ ఇంటికి పంపించేశారు.

గాజువాక సన్‌రైజ్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులు

ఆన్‌లైన్ పోర్టల్‌లో కమర్షియల్ ట్యాక్స్ చెల్లింపులు

ఆధునికీకరించిన పోర్టల్‌ను ప్రారంభించిన జాయింట్ కమిషనర్ కిరణ్‌కుమార్

ప్రజాశక్తి- ఎంవిపి కాలనీ : 1987 వాణిజ్య పన్నుల చట్టం ప్రకారం రిజిస్ట్రేషన్లకు, రిటర్న్స్ దాఖలుకు నూతనంగా ఆధునీకరించిన కమర్షియల్ టాక్స్ పోర్టల్‌ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పన్నుల శాఖ జాయింట్ కమిషనర్ వై.కిరణ్‌కుమార్ ఆరిలోవలోని తమ సంస్థ కార్యాలయంలో మంగళవారం మధ్యాహ్నం ఆవిష్కరించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ కమర్షియల్ ట్యాక్స్ వసూళ్లు 1987లో ప్రారంభమయ్యాయని, అనంతరం 2012 వరకు వాణిజ్య పన్నుల శాఖ ఆధ్వర్యంలోనే వసూళ్ళు జరిగాయన్నారు. 2013 నుంచి 2025 వరకు జివిఎంసికి అప్పగించినప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నేటి నుండి మళ్లీ ఈ పన్ను వసూళ్ల తమశాఖ ఆధీనంలోకి వచ్చాయన్నారు. మార్చినెలాఖరుతో ముగిసిన గతేడాదికి సంబంధించి జివిఎంసి ద్వారా రూ.36 కోట్లమేర వృత్తిపన్ను వసూళ్ళ జరిగాయన్నారు. మంగళవారం ప్రారంభించిన నూతన పోర్టల్ ద్వారా వసూళ్ల త్వరితంగాను, సులభతరంగాను జరుగుతాయన్నారు. ఇకనుంచి పాత బకాయిలు కూడా తామే వసూలు చేస్తామన్నారు. నూతన పోర్టల్ ద్వారా ఈ-రిజిస్ట్రేషన్, అప్లికేషన్ ట్రాకింగ్, ఈ రిటర్న్స్, ఈ పేమెంట్, ఈ రిసిప్ట్, చలనా స్టేటస్ , ఆర్‌సి ప్రింట్ సేవలు సులభతరం అవుతాయని. అంతేకాకుండా యూపీఐ సేవలు తప్ప అన్ని రకాల పేమెంట్ ఆప్షన్లు నూతన పోర్టల్‌లో అందుబాటులో ఉన్నాయన్నారు. కార్యక్రమంలో వాణిజ్య పన్నుల శాఖ డిప్యూటీ కమిషనర్ సి.బి రవికాంత్, డిప్యూటీ అసిస్టెంట్ కమిషనర్ సువర్ణ తదితరులు పాల్గొన్నారు

మాట్లాడుతున్న కిరణ్‌కుమార్, రవికాంత్

సిఎం సహాయనిధి చెక్కుల అందజేత

లబ్ధిదారులకు చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే బండారు

ప్రజాశక్తి- మాడుగుల : మండలంలోని కింతలి గ్రామానికి చెందిన మట్టా సాయికిరణ్‌కు ఇటీవల జరిగిన ప్రమాదంలో కాలు విరిగిపోవడంతో వైద్యఖర్చులకు రూ 74 వేలు, అలాగే కార్పెంటర్ పనిచేస్తుండగా ప్రమాదవశాత్తు చేతి వేలు కట్ అయిన లక్కోజి సూర్యప్రకాష్‌కు రూ.70 వేలు సీఎం సహాయనిధి నుంచి మంజూరైన ఆర్థికసాయం చెక్కులను ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి మంగళవారం అందజేశారు. కార్యక్రమంలో ఎంపిపితాళ్లపురెడ్డి రాజారాం, మాజీ ఎంపిపి పుప్పాల అప్పలరాజు, సర్పంచి భవాని, ఎంపిటిసి సభ్యుడు సన్యాసిరావు, ఉండూరి దేముడు తదితరులు పాల్గొన్నారు.

సరుకు రవాణాలో విశాఖపట్నం పోర్టు సరికొత్త రికార్డు

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ : 2024-25 ఆర్థిక సంవత్సరంలో 82.62 మిలియన్ మెట్రిక్ టన్నుల కార్గో హ్యాండ్లింగ్‌తో విశాఖపట్నం పోర్టు అథారిటీ మరో కీలక మైలురాయిని సాధించిందని పోర్టు కార్యదర్శి టి. వేణుగోపాల్ తెలిపారు గత ఆర్థిక సంవత్సరం సాధించిన 81.09మిలియన్ మెట్రిక్ టన్నుల సరుకు రవాణాను అధిగమించి, నూతన రికార్డును నెలకొల్పిందని తద్వారా సరుకు రవాణాలో దేశంలో మేజర్ పోర్టుల్లో తన ప్రత్యేకతను నిలుపుకుందన్నారు. ప్రపంచ వాణిజ్య రంగంలో మార్పులు, మౌలిక వసతులలో సవాళ్లను ఎదుర్కొన్నప్పటికీ, పోర్టు తన ప్రత్యేకతను కొనసాగించిందన్నారు. ప్రత్యామ్నాయ సరుకులపై దృష్టి, ఆధునీకృత మౌలిక సదుపాయాలు, వాణిజ్య భాగస్వాములతో సమన్వయం వంటి వ్యూహాత్మక చర్యల కారణంగా పోర్టు పనితీరు మరింత మెరుగైందన్నారు. .

విశాఖపట్నం పోర్టు

ముఖ్యమైన కార్గో విభాగాలైన క్రూడ్, పిఒఎల్ , మ్యాంగనీస్ ఓర్, బొక్సైట్, రైస్, జనరల్ కార్గోలో అధిక వృద్ధిని నమోదు చేయడం ద్వారా, తూర్పు తీరంలోని ప్రధాన గేట్‌వేగా విశాఖ పోర్టు తన స్థాయిని మరింత బలోపేతం చేసుకుందన్నారు. ఈ విజయంపై పోర్టు ఛైర్పర్సన్ డాక్టర్ ఎం. అంగముత్తు, సంతోషం వ్యక్తం చేస్తూ, పోర్టు ఉద్యోగులు, టెర్మినల్ ఆపరేటర్లు, స్టేక్‌హోల్డర్లు, వాణిజ్య సముదాయానికి అభినందనలు తెలిపారు. కార్గో హ్యాండ్లింగ్‌లో విశాఖ పోర్టు సిబ్బంది అంకిత భావానికి, సమర్థవంతమైన వ్యూహాలకు, స్టేక్‌హోల్డర్ల మద్దతుకు ఈ రికార్డు నిదర్శనమన్నారు. మౌలిక సదుపాయాల అభివృద్ధి, డిజిటలైజేషన్, గ్రీన్ పోర్ట్ పనితీరును మెరుగుపరిచేందుకు నిరంతరం కృషిచేస్తామని స్పష్టం చేశారు. విశాఖ .పోర్టు ప్రస్తుతం ఇన్నర్ ఛానెల్ లోతు పెంపు, పిపిపి విధానంలో బెర్త్‌ల మెకనైజేషన్, రోడ్డు మౌలిక సదుపాయాల అభివృద్ధి, షోర్ పవర్ ఫెసిలిటీ, ఒక మిలియన్ చెట్లు నాటే లక్ష్యంతో గ్రీన్‌పోర్ట్ కార్యక్రమాలు వంటి కీలక ప్రాజెక్టులపై ముందుకు సాగుతోందని వెల్లడించారు.